# మద్యం ప్రియులకు షాక్..

మొదటి పేజి తరువాయి

ఇక నుంచి తెలంగాణలో కింగ్ ఫిషర్, హీనెకెన్ బీర్ల అమ్మకాలు బంద్ కానున్నాయి. ఇందుకు కారణం.. ఆ బీర్ల తయారీ కంపెనీ తీసుకున్న నిర్ణయమే. అవును.. తెలంగాణకు తమ బీర్లను సప్లయ్ చేయబోమంటూ యునైటెడ్ బ్రేవరేస్ లిమిటెడ్ తేల్చి చెప్పింది. ఈ మేరకు బుధవారం నాడు అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది. బీర్ల ధరలను సవరించకపోవడంతో పాటు.. పాత బకాయిలను తెలంగాణ ప్రభుత్వం చెల్లించకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. కంపెనీ తీసుకున్న ఈ నిర్ణయంతో.. తెలంగాణలో కింగ్ ఫిషర్, హీనెకెన్ బీర్ల సరఫరా నిలిచిపోనుంది.

### కంపెనీ ప్రకటనలో ఏముందంటే..

సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 30కి ప్రకారం.. తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ కి తమ బీర్ సరఫరాను తక్షణమే నిలిపివేస్తున్నట్లు యునైటెడ్ బ్రేవరేస్ లిమిటెడ్ తన లేఖలో పేర్కొంది. టీజీబీసీఎల్ బీర్ల ప్రాథమిక ధరను 2019 నుంచి ఇప్పటి వరకు సవరించలేదని.. దీని కారణంగా రాష్ట్రంలో భారీగా నష్టాలు వస్తున్నాయని పేర్కొంది. అలాగే.. బీర్ల సరఫరాకు సంబంధించి తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ చాలా బకాయి పడిందని.. ఆ బిల్లులు చెల్లించకపోవడంతో కంపెనీ తీవ్రంగా నష్టపోతుందన్నారు. ఈ కారణంగా టీజీబీసీఎల్‌కి బీర్లను సరఫరా చేయడం సాధ్యం కాదని, ఇక నుంచి బీర్ల సరఫరా నిలిపివేస్తున్నట్లు యూబీఎల్ తన లేఖలో స్పష్టం చేసింది. తమ సమస్యలను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని యూబీఎల్ విజ్ఞప్తి చేసింది.

# మాదాపూర్‌లోని హెూటల్లో భారీ అగ్ని ప్రమాదం

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఓ హెూటల్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఇక్కడి డీమార్ట్ ఎదురుగా ఉన్న కృష్ణాస్ కిచెన్ రెస్టారెంట్‌లో ఈరోజు మధ్యాహ్నం ప్రమాదం జరిగింది. ప్రమాదం విషయం తెలియగానే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తోంది. అగ్ని ప్రమాదం కారణంగా ఆ చుట్టుపక్కల భారీగా పొగ అలుముకుంది. గ్యాస్ సిలిండర్ పేలడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని కథనాలు వస్తున్నాయి. దీనిపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

# విశాఖ రోడ్లపై పూలవర్షం

మొదటి పేజి తరువాయి



విశాఖపట్నం : జనవరి 08 విశాఖ చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లతో కలిసి మోదీ రోడ్ షో లో పాల్గొన్నారు. మోదీ, చంద్రబాబు, పవన్ త్రయం ఎక్కిన ప్రత్యేక వాహనం నిదానంగా ముందుకు సాగుతుండగా... ప్రజలు పూలవర్షం కురిపించారు. సిరిపురం సెంటర్ నుంచి ఏయూ ఇంజినీరింగ్ కాలేజి వరకు రోడ్డుకు ఇరువైపులా జనం పోటెత్తారు. ఎన్నికల వేళ ఇదే త్రయం విజయవాడలో నిర్వహించిన భారీ రోడ్ షోను తలదన్నేలా నేడు విశాఖలో రోడ్ షో జరిగింది. ఎన్డీయే కూటమి గెలిచాక ప్రధాని మోదీ తొలిసారి ఏపీ వచ్చిన నేపథ్యంలో... ప్రధాని పర్యటనను ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అడుగడుగునా విజయోత్సాహం ప్రతిబింబించేలా భారీ ఏర్పాట్లతో రోడ్ షో ఏర్పాటు చేసింది. కాగా, మోదీ, చంద్రబాబు, పవన్ వాహనం నేరుగా ఏయూ ఇంజినీరింగ్ కాలేజి మైదానంలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంలోకి ప్రవేశించింది. సభకు విచ్చేసిన ప్రజలకు అభివాదం చేస్తూ ముగ్గురు నేతలు ముందుకు సాగారు. ఇక, ఈ సభ ద్వారా మోదీ ఏపీకి సంబంధించిన అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. ఇక, వేదికపైకి చేరుకున్న అనంతరం... ప్రధాని మోదీని సీఎం చంద్రబాబు సత్కరించారు. మోదీకి శేషశయనుడి విగ్రహం, అరకు కాఫీని బహూకరించారు. వేదికపై మోదీ, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హెూంమంత్రి అనిత, మంత్రి నారా లోకేశ్ తదితరులు ఆసీనులయ్యారు.

# విశాఖలో సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



ఏపీ చరిత్రలోనే ఇది నిలిచిపోయే రోజు. భవిష్యత్‌లోనూ మా కూటమి కొనసాగుతుంది. ఢిల్లీలో గెలవబోయేది ఎన్డీఏనే. మేమంతా మోదీతోనే ఉంటాం. అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ ప్రజలకు దగ్గరైన వ్యక్తి మోదీ. మా కాంబినేషన్ ఎప్పటికీ ఉంటుంది. ప్రధానిగా మోదీ ఉంటారు. ప్రపంచం మెచ్చే నాయకుడు మోదీ. దేశం కోసం పనిచేసే నాయకుడు మోదీ. విభజన వేళ ఏపీకి అన్యాయం జరిగిందని చెప్పిన వ్యక్తి మోదీ. 7 మండలాలను రాష్ట్రంలో విలీనం చేసిన వ్యక్తి మోదీ. ఒక్కో ఇటుక పేర్చుకుంటూ రాష్ట్ర పునర్ నిర్మాణం చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి తీరుతాం. ఐఐటీ, ఐఐఎం, నిట్, ఎయిమ్స్, ట్రైబల్, సెంట్రల్ వర్సిటీలతోపాటు 12 యూనివర్సిటీలు ఏపీకి కేటాయించారు. కేంద్రం సాయంతో నిలదొక్కుకుని ముందుకెళుతున్నాం. రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయి. కష్టాలు, సమస్యలను అధిగమించి ముందుకెళ్తాం. కేంద్రం సాయంతో ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచుకుంటున్నాం. మోదీ నుంచి నేను ఎప్పుడూ స్ఫూర్తి పొందుతుంటా. అమరావతి నిర్మాణంలో మోదీ సహకారం కావాలి. అమరావతిని త్వరలో పూర్తి చేస్తాం. మోదీ సారథ్యంలోనే పోలవరం, నదుల అనుసంధానం పూర్తి చేస్తామని" చెప్పారు.

# ఉద్యోగ నోటిఫికేషన్లపై టీజీపీఎస్సీ కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఉద్యోగ నోటిఫికేషన్లపై టీజీపీఎస్సీ కీలక ప్రకటన చేసింది. వచ్చే మే 1వ తేదీ నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది. ఇందుకోసం, మార్చి 31 లోగా ఉద్యోగ ఖాళీల వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపింది. ఖాళీల ప్రకారం నోటిఫికేషన్ల జారీపై ఏప్రిల్‌లో కసరత్తు చేస్తామని తెలిపింది. కొత్త నోటిఫికేషన్లు ఇచ్చి ఆరు నుంచి ఎనిమిది నెలల్లో ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం గ్రూప్స్ ఫలితాలు విడుదలయ్యేలా చూస్తామని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఈ నెల 11, 12 తేదీల్లో బెంగళూరులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల సదస్సు ఉంటుందని వెల్లడించారు. ఉద్యోగ పరీక్షల విధానాలపై సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు.

### టీజీపీఎస్సీ గ్రూప్ 3 ప్రిలిమినరీ కీ విడుదల

రాష్ట్రంలో 1,365 ఉద్యోగ ఖాళీలకు నిర్వహించిన గ్రూప్-3 పరీక్ష ప్రిలిమినరీ కీని టీజీపీఎస్సీ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించింది. మూడు పేపర్లకు నిర్వహించిన ఈ పరీక్షలకు 5.36 లక్షల మంది హాజరయ్యారు.

# కేటీఆర్‌పై మరో ఫిర్యాదు..




హైదరాబాద్, జనవరి 08: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే ఫార్ములా ఈ రేస్ కేసులో ఏ1గా ఉన్న కేటీఆర్‌పై మరో ఫిర్యాదు ఏసీబీ, ఈడీలకు చేరింది. ఓఆర్ఆర్ టోల్ అక్రమాలపై ఏసీబీ దర్యాప్తు చేయాలంటూ యుగేందర్ గౌడ్ ఫిర్యాదు చేశారు. ఈ ఫార్ములా రేస్ ఒక్కటే కాదు.. ఓఆర్ఆర్ అక్రమాలపైనా విచారణ జరపాలని కోరారు. సీఎం, సీఎస్, ఈడీలతో పాటు ఏసీబీకి ఆయన ఫిర్యాదు చేశారు. ఓఆర్ఆర్ చుట్టూ మెయింటెనెన్స్ ఎక్కువగా ఉన్న ప్రాంతం అంతా హెచ్ఎండీఏ చేస్తుందన్నారు. ఐఆర్బీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కైటెక్స్ గార్మెంట్స్ కంపెనీలకు ఓఆర్ఆర్‌కు సంబంధించి 2023 ఏప్రిల్ నుంచి ముప్పై ఏళ్ల పాటు మెయింటెనెన్స్ ఇచ్చారన్నారు. రూ. 25 కోట్ల ఎలక్ట్రోరల్ బాండ్స్ బీఆర్ఎస్ పార్టీకి ఇచ్చింది కాబట్టే ఓఆర్ఆర్ మెయింటెనెన్స్ ఇచ్చిందని యుగేందర్ గౌడ్ తన ఫిర్యాదులో ఆరోపించారు. %ఈ వ్యవహారంలో క్విడ్ ప్రోకో ఇక్కడ చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. హెచ్ఎండీఏ నిధులపై ఫోరెన్సిక్ ఆడిట్ జరపాలని యుగేందర్ డిమాండ్ చేశారు. నిధుల దుర్వినియోగంలో అధికారుల పాత్రపైనా దర్యాప్తు జరపాలని కోరారు. కాగా, ఓఆర్ఆర్ టోల్ లీజ్ వ్యవహారంపై కేటీఆర్‌తో పాటు కేసీఆర్ పైనా ఈడీ ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎలక్టోరల్ బాండ్స్‌పై ఫోరెన్సిక్ ఆడిట్ జరపాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎలక్టోరల్ బాండ్స్‌ను స్క్రూటినీ చేసి ప్రభుత్వ కాంట్రాక్టు, పాలసీ నిర్ణయాలపై దర్యాప్తు జరపాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# యువతకు జాబ్ ఆఫర్స్..

మొదటి పేజి తరువాయి



అయితే దీనికి అప్లై చేయాలంటే ఎలాంటి అర్హతలు ఉండాలి, ఎంత జీతం వస్తుందనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

### ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు?

అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ కోసం పెళ్లికాని పురుషులు, మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చు. అగ్నిపథ్ పథకం కింద ఈ రిక్రూట్‌మెంట్ నాలుగు సంవత్సరాల పాటు కొనసాగుతుంది. ఈ వ్యవధి తర్వాత 25 శాతం మందికి ఎయిర్ ఫోర్స్‌లో శాశ్వత ఉద్యోగాలు ఇవ్వబడతాయి. ఈ పరీక్ష మార్చి 22, 2025న నిర్వహించబడుతుంది. దీని కోసం దరఖాస్తు చేసేందుకు జనరల్, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీ అభ్యర్థులకు రూ. 550 ఫీజుగా నిర్ణయించారు. డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లింపులు చేసుకోవచ్చు. ఈ అభ్యర్థుల కనీస వయస్సు 17.5 సంవత్సరాలు కాగా, గరిష్ట వయస్సు 21 సంవత్సరాలు ఉండాలి.

### ఎలాంటి చదువు ఉండాలి

/గణితం, భౌతికశాస్త్రం, ఆంగ్లంతో ఇంటర్మీడియట్ లో కనీసం 50% మొత్తం మార్కులు, ఆంగ్లంలో 50% స్కోర్ ఉండాలి సంబంధిత విభాగంలో 50% మొత్తం మార్కులతో ఇంజనీరింగ్‌లో డిప్లొమా, ఆంగ్లంలో 50% మార్కులు ఉండాలి ఫిజిక్స్, మ్యాథమెటిక్స్‌తో ఒకేషనల్ కోర్సు, కనీసం 50% మొత్తం మార్కులు, ఆంగ్లంలో 50% స్కోర్ ఉండాలి

### జీతం ఎంత ఉంటుంది?

ఇందులో ఎంపికైన యువతీయువకులకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో రూ. 48 లక్షల జీవిత బీమా అందిస్తారు. ఇది కాకుండా అగ్నిపథ్ స్కీం ద్వారా ఇతర అనేక ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉంటాయి. దీంతోపాటు మొదటి ఏడాదిలో నెలకు రూ.30,000, రెండో సంవత్సరంలో రూ.33,000, మూడో సంవత్సరంలో రూ.36,500, చివరిగా నాలుగో సంవత్సరంలో నెలకు రూ. 40,000 అందజేస్తారు. ఇలా ఎంపికైన యువత తక్కువ వయస్సు నుంచే మంచి వేతనాన్ని పొందవచ్చు.

# మోదీ నిర్దేశకత్వం, చంద్రబాబు నాయకత్వం...

మొదటి పేజి తరువాయి



ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. "కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలకు వారి పరిసరాల శుభ్రత భాధ్యతను తెలియజేస్తే అది స్వచ్ఛ భారత్ అవుతుంది. అదే కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ప్రజల్లో ధైర్యసాహసాలు నింపితే అది ఒక బలిష్టమైన, పటిష్టమైన భారత్ అవుతుంది. అది ఒక రోజున అఖండ భారత్ అయి తీరుతుంది. భారత్ ను ప్రపంచ దేశాల్లో మూడో బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేలా నడిపిస్తున్న మన ప్రియతమ ప్రధానికి నా తరఫున, ఐదు కోట్ల మంది ఆంధ్రుల తరఫున హృదయపూర్వక నమస్కారాలు. విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించి, రెవెన్యూ మంత్రిగా, ఆర్థికమంత్రిగా అంచెలంచెలుగా ఎదిగి, టీడీపీ రథ సారథి అయి, నాలుగోసారి ముఖ్యమంత్రి అయి, తెలుగు ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాజకీయ ఉద్దండులు అయిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు నా హృదయపూర్వక నమస్కారాలు. నా సహచర మంత్రి నారా లోకేశ్ కు, ఎన్డీయే కూటమి ఎమ్మెల్యేలు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి, బీజేపీ నేతలకు పేరుపేరునా నమస్కారాలు. మాకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు పేరుపేరునా నమస్కారాలు. ఇవాళ ప్రధాని మోదీ 7 లక్షల మందికి ఉపాధి కల్పించే రూ.2.10 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. అవినీతితో కూరుకుపోయి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక విలవిల్లాడుతున్న తరుణంలో మీరు మా కోసం నిలబడ్డారు. లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులతో మాకు అండగా నిలుస్తున్నందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు. 24 గంటలు తాగునీరు, మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్లు వేయగలుగు తున్నామంటే అందుకు కారణం మోదీ గారు వెన్నుతట్టి మద్దతుగా నిలుస్తున్నారు. గత ఐదేళ్ల అవినీతి, అరాచక పాలనతో ఏపీ అంధకారంలో మునిగిపోయినప్పుడు... ఆంధ్రాకు ఇక ఎలాంటి అవకాశమే లేదు అనుకున్న సమయంలో... ఇటువంటి స్థితి నుంచి అభివృద్ధి అంటే ఆంధ్రానే అనుకునేలా చంద్రబాబు నాయకత్వంతో ప్రధాని మోదీ నిర్దేశకత్వంలో వారి సూచనలు, సలహాలతో మా మంత్రి వర్గం, కార్యకర్తలు అభివృద్ధిలో భాగమవుతాం. ప్రజలు మాపై నమ్మకం పెట్టారు....ఆ నమ్మకం ఫలితమే ఇవాళ రూ.2 లక్షల కోట్లకు పైగా పనులు రాష్ట్రానికి వచ్చాయి. ఈ దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించేలా ప్రధాని మోదీకి ఆ లక్ష్మీనరసింహస్వామి దీర్ఘాయుష్షును ఇవ్వాలని కోరుకుంటున్నాను" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# ఏపీని నెంబర్ 1గా నిలబెడతాం

మొదటి పేజి తరువాయి



రాష్ట్రాన్ని డిజిటల్ రెవల్యూషన్ వైపు నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. డ్రోన్ల టెక్నాలజీని సహాయ కార్యక్రమాల్లోనూ వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు విశాఖకు వస్తున్నారని.. సుమారు 2 లక్షల కోట్లకు పైగా ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారని అన్నారు. ఏపీ డిజిటల్ టెక్నాలజీ సమ్మిట్.. భవిష్యత్తు టెక్నాలజీ అభివృద్ధికి వేదిక కానుందన్నారు. టెక్నాలజీ మాత్రమే కాదు విజన్ కూడా ఎంతో ముఖ్యమని... అప్పుడే మనం అనుకునే లక్ష్యాల్ని సాధించగలమని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో స్వర్ణాంధ్ర 2047 వైపు అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఎన్ఆర్ఐఎఫ్ ర్యాంకింగ్‌లో ఏపీ 9వ స్థానంలో ఉందని.. మూడవ స్థానానికి తీసుకువెళ్తామని మంత్రి ధీమాగా చెప్పారు. చిత్తూరు, తిరుపతి ఎలక్ట్రానిక్ హబ్‌గా తయారుస్తున్నామన్నారు. గోదావరి జిల్లాలో ఆక్వా పరిశ్రమపై ఫోకస్ చేస్తున్నామని.. డ్రోన్ టెక్నాలజీపై దృష్టి పెట్టామన్నారు. విశాఖను ప్రపంచానికి డేటా సిటీగా తయారు చేస్తామని అన్నారు. రూ.500 కోట్ల బడ్జెట్ స్టార్ట్ అప్ పరిశ్రమల కోసం కేటాయించామన్నారు. విద్యా రంగంలో అనేక సంస్కరణలను ప్రవేశపెడుతున్నామన్నారు. విద్యా సంస్థలను పరిశ్రమలతో అనుసంధానం చేస్తున్నాము. యువతలో స్కిల్స్‌ను పెంపొందిస్తున్నామని తెలిపారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తుందని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. కాగా.. విశాఖలో జనవరి 8, 9 తేదీల్లో ఏపీ డిజిటల్ టెక్నాలజీ సదస్సు జరుగనుంది. రెండు రోజుల పాటు జరుగనున్న ఈ సదస్సులో ఐటీ, ఐటీఈఎస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్, ఎలక్ట్రానిక్స్, స్మార్ట్ అండ్ సస్టెయినబుల్ టెక్నాలజీ, మెడికల్ అండ్ హెల్త్ టెక్నాలజీ, క్రియేటివ్ టెక్నాలజీలపై చర్చలు జరుగనున్నాయి. ఈ సదస్సుకు ఏపీ ప్రభుత్వం, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా సహకారం అందిస్తోంది.

# కేటీఆర్ పిటిషన్‌పై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



కేటీఆర్ తరఫున లాయర్ వాదనలు వినిపించారు. ఈ పిటిషన్‌పై తీర్పును సాయంత్రం 4 గంటలకు వెల్లడిస్తామని న్యాయస్థానం తెలిపింది. తీర్పును సాయంత్రానికి వాయిదా వేసింది. విచారణ సందర్భంగా హైకోర్టు పలు కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సమయంలో న్యాయవాది సమక్షంలో విచారణకు అనుమతి ఇవ్వలేదని.. ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఆదేశాలు ఇచ్చామన్న విషయాన్ని న్యాయస్థానం ప్రస్తావించింది. ఎంపీ అవినాష్‌రెడ్డి సీబీఐ కేసులో తాము ఇచ్చిన ఆర్డర్ కాపీ చదివారా అని హైకోర్టు ప్రశ్నించింది. న్యాయవాదిని అనుమతించిన పలు సుప్రీం కోర్టు తీర్పులను కేటీఆర్ తరఫు న్యాయవాది ప్రస్తావించగా.. న్యాయవాదిని విచారణ సందర్భంలో అనుమతి ఇవ్వని పలు తీర్పులను ఏఏజీ రజనీకాంత్ రెడ్డి ప్రస్తావించారు. ఏసీబీ విచారణ సమయంలో కనిపించేంత దూరంలో న్యాయవాది కనిపించేలా విచారణ గదులు ఉన్నాయా అని ఏఏజీని హైకోర్టు ప్రశ్నించింది. "ఒక రూంలో ఇన్వెస్టిగేషన్.. ఇంకో రూములో అడ్వకేట్ కూర్చుంటే ఏం ప్రాబ్లం.. ఏసీబీలో అలాంటి వసతులు ఉన్నాయా అని ఏఏజీని హైకోర్టు ప్రశ్నించింది. న్యాయవాదికి కేటీఆర్ కనిపించేలా విజిబుల్ డిస్టెన్స్‌కు ఏసీబీలో సౌకర్యం ఉందో లేదో చెప్పాలని ఏఏజీకి హైకోర్టు ఆదేశించింది. దీనిపై సాయంత్రం 4 గంటలకు చెబుతామని కోర్టుకు ఏఏజీ తెలిపింది. విచారణ గదిలోకి నిందితుడితో న్యాయవాదిని కలిసి అనుమతి ఇచ్చే ప్రసక్తే లేదని ధర్మాసనం తేల్చిచెప్పింది. కానీ ఇక్కడ కేటీఆర్ గతంలో మాజీ మంత్రి , ప్రస్తుత ఎమ్మెల్యే కాబట్టి.. న్యాయవాదికి కనిపించేలా విచారణ గదిలో ఏర్పాట్లు ఉన్నాయా అని హైకోర్టు ప్రశ్నించింది.

### ఏసీబీ వరుస ప్రశ్నలు.. షాక్‌లో ఐఏఎస్

కేటీఆర్‌పై థర్డ్ డిగ్రీ ఉపయోగించరు కదా అని న్యాయస్థానం ప్రశ్నించింది. కేటీఆర్‌పై థర్డ్ డిగ్రీ ఉపయోగించే అవసరం లేనప్పుడు.. ఇన్వెస్టిగేషన్ రూమ్‌లో న్యాయవాది ఉండడం ఎందుకు అని ప్రశ్న వేసింది కోర్టు. ఒక ముగ్గురి న్యాయవాదుల పేర్లు ఇవ్వాలని కేటీఆర్ న్యాయవాదికి చెప్పిన ధర్మాసనం.. వారిలో ఒకరిని విజుబుల్ డిస్టెన్స్ వరకు మాత్రమే అనుమతి ఇస్తామని స్పష్టం చేసింది. అనంతరం తీర్పును ఈరోజు సాయంత్రం 4 గంటలకు హైకోర్టు వాయిదా వేసింది.

# రాసి పెట్టుకోండి... ఢిల్లీ ఎన్నికల్లో గెలిచేది ఎన్డీయే



ఇవాళ విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న రోడ్ షో అదిరిపోయిందని, బ్రహ్మాండంగా జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ రోజు మన రాష్ట్రానికి చరిత్రలో మిగిలిపోయే రోజు అని అభివర్ణించారు. ప్రధాని చేతుల మీదుగా రూ.2,08,548 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఇవాళ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశాం అని వెల్లడించారు. ఇలాంటి శుభదినం నా జీవితంలో, ఆంధ్రరాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా జరిగిందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో అండగా ఉన్న ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని పేర్కొన్నారు. "చిరకాల వాంఛ అయిన విశాఖ రైల్వే జోన్ కు గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రధానమంత్రి ఆశీస్సులతో విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అయ్యాయి. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్ కోసం రూ.1877 కోట్ల పెట్టుబడి పెడుతున్నాం. కృష్ణపట్నం వద్ద క్రిష్ సిటీ కోసం రూ.2,300 కోట్ల పెట్టుబడులు పెడుతున్నాం. రూ.6,177 కోట్లతో ఏడు రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశాం. మూడు రైల్వే ప్రాజెక్టులు ప్రారంభిస్తున్నాం. ఏడు జాతీయ రహదారులకు ప్రారంభోత్సవం చేస్తున్నాం. మా ప్రభుత్వం వచ్చి ఏడు నెలలే అయింది. ఎన్నికలయ్యాక మోదీ మొదటిసారిగా రాష్ట్రానికి వచ్చారు. రావడంతోనే రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారంటే... ఆంధ్ర రాష్ట్రమంతా వినిపించేలా గట్టిగా చప్పట్లు కొట్టి ఆయనను అభినందించాలి. అనునిత్యం అండగా నిలుస్తూ, అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తున్న వ్యక్తి నరేంద్ర మోదీ. మోదీ అభిమానం ఉత్తరాదికే పరిమితం అని కొందరు మాట్లాడుతున్నారు... కానీ దేశం, ప్రపంచం మొత్తం మెచ్చే నాయకుడు ప్రధాని మోదీ. మొన్నటి ఎన్నికల్లో మోదీ, మిత్రుడు పవన్ కల్యాణ్, నేను కలిశాం. నేను నాలుగున్నర దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నాను. కానీ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ కూడా ఇంత భారీ స్థాయిలో గెలవలేదు. 93 శాతం స్ట్రయిక్ రేట్, 57 శాతం ఓట్లేశారు, 175కి 164 సీట్లు గెలిచాం. 25కి 21 పార్లమెంటు సీట్లు గెలిచాం. భవిష్యత్తులో ఎప్పుడూ కూడా ఏపీలో ఈ కాంబినేషన్ ఉంటుంది... దేశ రాజకీయాల్లో మోదీనే ప్రధానిగా ఉంటారు. ఇటీవల హర్యానాలో, మహారాష్ట్రలో ఎన్నికలు జరిగాయి... ఈ రెండు చోట్ల ఎన్డీయే కూటమి తిరుగులేని విజయం సాధించింది. రేపు ఢిల్లీ ఎన్నికలు వస్తున్నాయి.... రాసిపెట్టుకోండి.... ఢిల్లీలో గెలవబోయేది ఎన్డీయే. దానికి కారణం నరేంద్ర మోదీ. దేశం కోసం పనిచేస్తే ప్రజలందరూ వెంట నిలుస్తారు. ఇందుకు ఇవాళ్టి సభలో మోదీ మోదీ నినాదాలే అందుకు నిదర్శనం. సంస్కరణలు, సుపరిపాలనతో దేశాన్ని మోదీ ముందుకు తీసుకువెళుతున్నారు. పీఎం కిసాన్ కింద రైతులకు ఏడాది రూ.6 వేలు ఇస్తున్నారు. కొవిడ్ సమయంలో ప్రారంభించిన రూ.5 కేజీల బియ్యం పథకాన్ని ఇవాళ కూడా కొనసాగిస్తున్నారు. దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చడానికి మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా, గతి శక్తి వంటి విప్లవాత్మక కార్యక్రమాలతో దేశాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. ఇళ్లు లేని కోట్లాది పేదలకు ఇళ్లు కట్టించారు. జనవరి 1న ప్రత్యేకంగా క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి నేను రైతులతోనే ఉంటాను అని చెప్పిన వ్యక్తి నరేంద్ర మోదీ. నాలుగు కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా పీఎం ఫసల్ బీమా పథకం అమలు చేస్తున్నారు. రూ.3,850 కోట్లతో ఎరువుల సబ్సిడీ కొనసాగించాలని క్యాబినెట్ లో నిర్ణయించారు. పేదల కోసం పీఎం సూర్యఘర్, కుసుమ్ వంటి పథకాలు తీసుకువచ్చారు. ఎవరి ఇంటిపై వారే సౌర శక్తిని ఉపయోగించుకుని కరెంటు తయారుచేసుకునే పథకాలు ఇవి. భవిష్యత్తులో కరెంటు చార్జీల భారం లేకుండా పేదలకు అండగా నిలిచే పథకాలు తీసుకువచ్చారు. ఇవన్నీ ఏడు నెలల్లో చేయగలిగారు. వారి విధానం... సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్... ఇదే నినాదంతో ముందుకు వెళుతున్నారు. 2014లో భారత ఆర్థిక వ్యవస్థ 11వ స్థానంలో ఉంటే, ఇప్పుడు ఐదో స్థానంలో ఉంది. 2029కి మూడో స్థానంలోకి వచ్చే భారతదేశం... 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థికవ్యవస్థగా ఎదుగుతుంది. ఇది వేరేవాళ్లకు సాధ్యం కాదు... ఒక్క నరేంద్ర మోదీకే సాధ్యం. మన రాష్ట్రానికి వస్తే... విభజన జరిగినప్పుడు న్యాయం జరగలేదని చెప్పి, న్యాయం చేయాలని చర్యలు తీసుకున్న వ్యక్తి మోదీ. పోలవరం పూర్తి కావాలంటే తెలంగాణలోని ఏడు మండలాలు ఆంధ్రప్రదేశ్ కు ఇవ్వాలని చెప్పి, ఆ ఏడు మండలాలు ఇచ్చిన తర్వాతే పార్లమెంటు సమావేశాలు పెట్టిన వ్యక్తి మోదీ.

## జి.ఎం.ఆర్ ఎంప్లాయిడ్ ఓల్డ్ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయం..



కడప (కదిలించే వార్త) జనవరి 08: పెళ్లిళ్ల ఆర్థిక సహాయం, అనారోగ్య బారిన పడినవారికి వైద్య ఖర్చులు, అవసరమైన వారికి రక్తదానం, అన్నదానం వంటి సేవ కార్యక్రమాలు జి.ఎం.ఆర్ ఎంప్లాయిడ్ ఓల్డ్ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా చేయడం గొప్ప విషయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి అన్నారు. జి.ఎం.ఆర్ పాలిటెక్నిక్ కాలేజీలో చదివిన పూర్వ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం చక్కటి వేదికగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. బుధవారం కడప బిజెపి కార్యాలయంలో జి.ఎం. ఆర్ ఎంప్లాయిడ్ ఓల్డ్ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ రూపొందించిన నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విలేకరులతో శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువు కోసం 1987లో అప్పటి సీఎం ఎన్టీఆర్ శ్రీశైలం, మదనపల్లెలో రెండు పాలిటెక్నిక్ కాలేజీలు ప్రారంభించారని గుర్తు చేశారు. 1988వ సంవత్సరం ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ నేను (శశి భూషణ్ రెడ్డి) మదనపల్లిలో జిఎంఆర్ పాలిటెక్నిక్ కాలేజీలో చేయడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. అక్కడ చదివిన పూర్వ విద్యార్థులు అందరూ కలిసి పేద విద్యార్థులకు కోసం ఆర్థిక, ఆరోగ్యకరమైన సమస్యల పరిష్కారం కోసం కోసం పలుసేవ కార్యక్రమాలు చేపట్టడం అదిరిందినిమన్నారు, ఈ కార్యక్రమంలో జి.ఎం.ఆర్ ఎంప్లాయిడ్ ఓల్డ్ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు రాజారావు, కన్వీనర్ నిత్య, కో కన్వీనర్ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగేశ్వర్రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు..

## ఘనంగా శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ జయంతి వేడుకలు



వేంపల్లె (కదిలించే వార్త) జనవరి 08: విశ్వ నిర్మాణ శాస్త్రవేత్త స్టీఫెన్ విలియం హాకింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు పొన్నతోట గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్టీఫెన్ హాకింగ్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక నారాయణ రెసిడెన్షియల్ స్కూలు ఆవరణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీఫెన్ విలియం హ్యాకింగ్ శాస్త్రవేత్త బ్లాక్ హెూల్స్ కృష్ణ బిలాలకు సంబంధించి అనేక అంశాలకు పరిశోధనలు చేశారని ఆయన గొప్ప సైద్ధాంతిక భౌతిక శాస్త్రవేత్త అని కొనియాడారు. ఆయన 21వ ఏటనే నాడీ వ్యవస్థకు సంబంధించిన జబ్బు విస్తరించి కొన్ని దశాబ్దాలకు శరీరం కదలని స్థితికి చేరుకుందని అట్టి పరిస్థితుల్లో కూడా శాస్త్ర సాంకేతిక పరిసరాల సహాయంతో కేవలం ఒక దవడ ఎముకతో తన భావాలు వ్యక్తం చేసేవారని తెలిపారు. అలా శరీరం కదలలేని స్థితిలో ఉండి కూడా ఆయన చేసిన పరిశోధనలు ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతించాయన్నారు. ఆయన రాసిన కాలం సంక్షిప్త కథ అన్న పుస్తకం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించిందన్నారు. మరణించే సమయానికి ఆయన క్రైమ్ బ్రిడ్జి విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ కాస్మాలజీ రీసెర్చ్ డైరెక్టర్ గా పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బయన్న, పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ మహాలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టినరోజు సందర్భంగా

### పలు కార్యక్రమాలలో పాల్గొంటారు



తనకల్లు (కదిలించే వార్త) జనవరి 08: బాలసముద్రం పంచాయితీ లో గత 25 సంవత్సరాల నుండి టిడిపి పార్టీకి ఎన లేని సేవ చేసి కార్యకర్త స్థాయి నుంచి అలు పెరగని పోరాటం చేసి ప్రతి ఒక్కరి మన్ననలను దీవెనలు పొంది కదిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అభిమాన తమ్ముడిగా కార్యకర్తగా ప్రజా సేవకుడుగా పేరు తెచ్చుకొని మరి అంతే కాకుండా బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధికై ఎంతో శ్రమించి బీసీల యొక్క ముద్దుబిడ్డగా మరి బీసీల యొక్క అభ్యున్నతికి ఎంతో కృషిచేసి బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షునిగా పనిచేసి బీసీలు శభాష్ అనేటట్టుగా ఈరోజు మన అందరి యొక్క అభిమాన టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా ఉండి పంచాయతీలో ఏ అభివృద్ధి కార్యక్రమాట్కనా ముందుకెళ్లాలంటే ముందుగా నిలబడి తన వంతు గా కష్టపడి పనిచేసే నాయకుడు మరి అలాంటి మన సోంపాలెం నాగభూషణం మామగారి కి (అడ్వాన్స్) రేపటి రోజున జన్మదిన వేడుకలు జరుపుకుంటున్నటువంటి సోంపాలెం నాగభూషణం జన్మదిన శుభాకాంక్షలు ఇట్లు మీ అభిమాన పాత్రికేయులు కదిరి నియోజకవర్గం రజక సాధికార కమిటీ అధ్యక్షులు మీరాశి వేమ నారాయణ టిడిపి ఉపాధ్యక్షునికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులకు ట్రాఫిక్ పోలీసుల అవగాహనా సదస్సు



వరంగల్ (కదిలించే వార్త) జనవరి 08: వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఎల్లంబజార్ లోని ఇస్లామియా హైస్కూల్ లో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన సదస్సు నిర్వహించరూ. ఈ సదాస్సు లో ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల గురించి వివరిస్తూ విద్యార్థుల కుటుంబ సభ్యులు టూవీలర్ వాహనాలపై వెళుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రాంగ్ రూట్లో వెళ్లకూడదని, వెహికల్ సంబంధించి డాక్యుమెంట్స్ అన్ని కలిగి ఉండాలని, మైనర్లు ఉంటే డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని, డ్రైవింగ్ చేయడానికి లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రమాదకరంగా రాష్ డ్రైవింగ్ చేయరాదని,ముగ్గురి తో డ్రైవింగ్ రైడింగ్ చేయొద్దని చెప్పి, ఇట్టి విషయాలు కూడా మీ తల్లిదండ్రులతో సంభాషణ చేయాలని హెల్మెట్ పెట్టుకుంటేనే స్కూల్ కి తీసుకెళ్లాలని విద్యార్థులకు వివరించరూ. కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ సిఐతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ రానా ఫీరుదొజ్, కరస్పాండెంట్ అంజాద్ అలీ,హెడ్ కానిస్టేబుల్ సర్దార్ అలీ,పిసి రమేష్, ఆసిఫ్ లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు

### వేగంగా రోడ్డు పనులు తగ్గేదే లేదంటున్న





చిలమత్తూర్ (కదిలించే వార్త) జనవరి 08: మండల పరిదిలో జర వేగంగారోడ్డు పనులు పూర్తి అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ప్రభుత్వ కార్యాలయాలకు మరియు తుమ్మలకుంట హైవే వరకు తారు రోడ్డు పనులు తొందరగా పూర్తి చేసిన సందర్భంగా చిలమత్తూర్ మండల తహసీల్దార్ కార్యాలయం,ఎంపీడీఓ కార్యాలయం, రోడ్డు పనులు చేయిస్తున్న జడ్పిటిసి అనూష మామ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు యాదవ్,ఆధ్వర్యంలో రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయి, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, మండలానికి ఇలాంటి నాయకులు ఉంటే అభివృద్ధి చేసి చూపిస్తారని స్థానికులు చర్చించు కుంటున్నారు ప్రజలు, జడ్పిటిసి అనూష,టిడిపి నాయకుడు నాగరాజ్ యాదవ్, ఎంపిటిసి భర్త నాగరాజ్ స్వామిలపై హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నాగరాజ్ యాదవ్,నాగరాజు స్వామి, హుసేన్ పురం రామంజి, వడ్డీపల్లి ఆంజ నేయులు,తదితరులు పాల్గొన్నారు

## రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం కూటమి ప్రభుత్వం




చిలమత్తూర్: (కదిలించే వార్త) జనవరి 08: మండల కేంద్రం లోని స్థానిక సచివాలయం వద్ద బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో ప్రతిష్టత్మకంగా రెవిన్యూ సదస్సుకు విశేష స్పందన వచ్చింది, ఎక్కువగా భూ సమస్య లపై దరఖాస్తు లు వచ్చాయి ని స్థానిక తహసీల్దార్ తెలిపారు,ఈ సందర్భంగా మండల టీడీపీ పార్టీ కన్వీనర్ రంగారెడ్డి మాట్లాడుతు ఆనాటి వైస్సార్సీపీ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంను భూములును సర్వనాశనం చేసారని, నాయకులు మంత్రులు,ఎక్కడ చుసిన భూ మ్యాపియా చేశారాని సామాన్య రైతులకు చెందిన భూములు మాయ చేశారాన్నరు,నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలనే మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలు వద్దకే రెవిన్యూ సిబ్బందిని పంపి సమస్యలు పరిస్కారం చేసేలా చేపట్టారని రైతులు అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు,మెదటగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించడానికి మీభూమి- మీ హక్కు అనే నినాదంతో ప్రజలకు వద్దకు ప్రజాసమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు అధికారులు ప్రజలవద్దకు వెళ్లి అందుబాటులో ఉండే విధంగా చిలమత్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సు కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ అర్జీల రూపంలో వచ్చిన సమస్యలు త్వరిత గతిన పరిష్కరించే విధంగా పని చేయాలనీ కోరడమైనది. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ రంగారెడ్డి,నాగేంద్ర, నందిశప్ప,జనసేన పార్టీ మండల కన్వీనర్ చిన్నా ప్రవీణ్, జిల్లా కార్యదర్శి ఏ వి.రమణ,వీరపురం సర్పంచి చెనమ్మ,జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబెర్ అగ్గి శ్రీనివాసులు,ఉపాధ్యక్షుడు లక్ష్మణ మూర్తి,మండల నాయకులు అంజినేయులు సంయుక్త కార్యదర్శులు సోముశేఖర్, జగదీష్,మోహన్ టీడీపీ నాయకులు దేమీకేతేపల్లి అంజినప్ప, బేకరీ గంగాధర్, నందిశప్ప,తిప్పారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమాలకు ప్రోత్సాహమా...?

## నివురు గప్పిన నిర్లక్ష్యమా....?

### కబ్జాసురులను కాపాడుతున్నారా..? అంతుచిక్కని అధికారుల వైఖరి...



గార్లదిన్నె మండలం (కదిలించే వార్త) జనవరి 08: నోరు మెదపలేని పేదల భూములు కాజేసి లక్షల రూపాయల సొమ్ము చేసుకోవడం, కబ్జాలను ఆదాయ వనరులుగా మార్చుకోవడం ఈ ప్రాంతంలో కొందరికి సర్వసాధారణమైన చర్య. అధికారుల అలసత్వము మితిమీరిన కబ్జాదారుల తెలివితేటలో తెలియదు కానీ వారి మధ్య బలి అయింది మాత్రం దళిత రైతులు.ఒక భూమికి చెందిన పట్టాదారు పాసుపుస్తకం మార్చాలి అంటే ఆ భూమి పూర్వార్జితమా, స్వార్జితమా, పత్రాలు ఏంటి, పేర్లు సరిగ్గా ఉన్నాయా లేదా అని అనేక కోణాలలో రోజుల తరబడి విచారణ చేసే రెవెన్యూ అధికారులు కేవలం దళితుల భూమి అనే చులకన భావంతో అక్రమార్కులకు అనుకూలం ఇచ్చారా. మీడియా కథనాలు వెలువడినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారుల వైఖరి ఆంతర్యం ఏమిటి..? అని పలు కోణాలలో మండల వ్యాప్తంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిన్నటి రోజున (బుధవారం) కదిలించే వార్త పత్రికలో ప్రచురించబడిన దళితుల భూమి కబ్జా సంచికపై అధికారులలో ఎటువంటి చలనం లేకపోవడం అనేక అనుమానాలను వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే సర్వం కోల్పోయి అనామకులుగా నిలిచిపోయిన దళిత రైతులు మండల కేంద్రానికి కూడా వెళ్లడానికి దారి ఖర్చులకు కూడా ఆర్థిక స్తోమత లేని అభాగ్యస్థితిలో ఉన్నారు. గతంలో అనేకసార్లు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తమ భూమి తమకు కావాలని శ్రమించి విసిగి వేసారి పోయిన రైతుల ఆర్తనాధాలను రెవెన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు. మండల పరిధిలోని ఇల్లూరు గ్రామ రెవెన్యూ పొలంలో గల 300-5,300-6,300-7, 334-22, 300-5,773,300-8 మరియు ఇంకా పలు సర్వే నెంబర్లలో సుమారు 10,15 ఎకరాల మేర ఈ కబ్జాదారులు కన్నేసి కాజేయడం జరిగింది. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పెడుతూ కబ్జారాయుళ్లను కాపాడడం కోసమే తమ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారా లేక నయానో భయానో భూములను తమ పేరున అధికారుల చేత మార్పించుకున్నారా . ఏం జరిగిన వాస్తవానికి భలి అయింది మాత్రం దళిత రైతులే. తరువాయి భాగం మరిన్ని వివరాలతో రేపటి సంచికలో...

## అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని పట్టివేత

### పట్టుబడిన ఐచర్ వాహనాన్ని వదిలేసినట్టు సమాచారం ?



వేముల మండల(కదిలించే వార్త) జనవరి 08: కేంద్రంలోని మీది పెంట్ల పంచాయతీలో ని మారుమూల గుట్ట లోని బక్కన్నగారి పల్లె గ్రామానికి చెందిన బి.వెంకట్ నాయక్ అరటి తోటలోని ప్యాక్ హౌస్ లో అక్రమంగా నిల్వ చేసి రవాణాకు సిద్ధం చేస్తుండగా 4800 కేజీల రేషన్ బియ్యాన్ని, ఒక ఐచర్ వాహనాన్ని విజిలెన్స్ అధికారులు మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో పట్టు బడ్డారు. సమాచారం రాక మునుపు ఇంకా పెద్ద మొత్తంలో రవాణా చేసినట్టు సమాచారం. బుక్కపట్నం మండలం గోపులాపురం తాండ కు చెందిన కె.లక్ష్మి ప్రసాద్ నాయక్ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి బియ్యాన్ని తమ ఏజెంట్ల ద్వారా పల్లెల నుంచి సేకరించి మీది పెంట్ల గ్రామ పొలంలో డంపింగ్ చేసి రవాణాకు సిద్ధం చేస్తుండగా పక్కా సమాచారంతో విజిలెన్స్ సిఐలు శివన్న,నారకుల నారాయణ,ఏవో బాల గంగాధర్ రెడ్డి, పులివెందుల ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసిల్దార్ సుధీర్ లు దాడి చేసి ఐచర్ వాహనాన్ని,పెద్ద మొత్తంలో రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. అయితే రాత్రికి రాత్రే అక్రమ రేషన్ ముఠా అధికారులను మేనేజ్ చేసి పట్టుకున్న ఐచర్ వాహనాన్ని తప్పించి కేవలం రేషన్ బియ్యం పట్టుకున్నట్లు చూపారు.పేద ప్రజల పొట్ట నింపేందుకు ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నాయి. అయితే రేషన్ షాపులో అందించే బియ్యం దొడ్డు రకం కావడంతో అక్రమ వ్యాపారులు, దళారులు పేదల దగ్గర తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేస్తు ఆ బియ్యాన్ని ఇతర జిల్లాలకు సరఫరా చేస్తున్నారు. బియ్యం అక్రమ దందా మూడు పువ్వులు,ఆరు కాయలు గా నియోజకవర్గస్థాయిలో కొనసాగుతుంది. పట్టుపడ్డ బియ్యాన్ని అధికారులు పులివెందులోని సివిల్ సప్లయర్స్ గౌడన్ కి తరలించారు.

## కొండవాండ్ల పల్లెలో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటి

## ఎన్ఎస్ఎస్ యూనిట్-11 విద్యార్థుల స్వచ్ఛత కార్యక్రమంలి



చక్రాయపేట (కదిలించే వార్త) జనవరి 08:ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ లోని ఎన్ఎస్ఎస్ యూనిట్-11 వాలంటీర్స్ దత్తత తీసుకున్న గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చక్రాయపేట మండలంలోని కొండవాండ్ల పల్లెలో ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవడం వలన కలిగే లాభా, నష్టాలను గురించి గ్రామ ప్రజలకు క్లుప్తంగా వివరించారు .అలాగే స్వచ్ఛభారత్ లో భాగంగా గ్రామంలోని మురికి కాలువలను వీధులను శుభ్రం చేశారు. గర్ల్స్ చైల్డ్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో ఆడపిల్లలు చదువుకోవడం వల్ల ఎంత ముఖ్యమో ప్రజలకు వివరించారు. అలాగే గ్రామంలో ఉన్నటువంటి ప్రైమరీ స్కూల్ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో వారికి అర్థమయ్యేలా వివరించారు ఇంటర్మీడియట్ తర్వాత ఎంట్రన్స్ పరీక్షలకు ఎలా రాయాలి వాటికి ఎలా సంసిద్ధం అవ్వాలి అనే దాని గురించి క్లుప్తంగా వివరించారు అలాగే గురుకులాలలో విద్యార్థులకు ఉన్నటువంటి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎన్ఎస్ఎస్ యూనిట్ -11 వాలంటీర్స్ ను ప్రోగ్రామ్ ఆఫీసర్ గోవర్ధన్, డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి పెనుగొండ రవికుమార్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.దీప్తి అభినందించారు

## అధికారం వస్తే ఒకరిద్దరికి మాత్రమే అవకాశమిస్తారా?

### ఆనాడు జేజేలు,చప్పట్లు కొట్టిన నాయకులు.ఈ రోజున

### నన్ను సస్పెండ్ చేశారు అంటూ సీనియర్ నాయకుడు ఆవేదన

### నా జీవితం అంతా పార్టీ కోసమే అంటున్నా :- రామప్ప కొత్తచామలపల్లి



చిలమత్తూరు (కదిలించే వార్త) జనవరి 08: మండల కేంద్రంలో 1982 నుండి పార్టీ కోసం కష్టపడ్డాను ఇప్పుడు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న టిడిపి నాయకులు.నన్ను ఎందుకు సస్పెండ్ చేశారో తెలపండి సీనియర్ నాయకుడు రామప్ప బుధవారం హిందూపూర్ నియోజకవర్గ చిలమత్తూరు మండల కొత్త చామలపల్లి వాసి సీనియర్ నాయకుడు మరియు టీడీపీ ఉపాధ్యక్షుడు రామప్ప గత ఐదు సంవత్సరాల వైసిపి అధికారంలో... అవినీతి పాలైనా, పోరాటాలు చేస్తే... జేజేలు కొట్టి చప్పట్లు కొట్టి సంతోషించినవారు, ఈనాడు ఎవరైనా తెలుగుదేశం నాయకులు తప్పుచేస్తే ఆతప్పును విమర్శించినందుకు నాతో పార్టీకి దూరంచేశారు. అవినీతి చేసేవాడు ఏంతటి వాడినైనా ఎదిరించి మాట్లాడినందుకు ఇప్పుడు నన్ను పార్టీకి దూరం పెట్టారు ..టీడీపీ పార్టీ మా నరనరాల్లోన 1982 సం "నుంచి2025 ˘ం"వరకు పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే మమ్మల్ని పార్టీకి దూరం చేస్తారు అవినీతిపరులని ప్రోత్సహిస్తారు నీతి నిజాయితీపరులకుపార్టీలో స్థానము కల్పించరా? అధికారం వస్తే..ఒకరిద్దరకు మాత్రమే అవకాశం ఇస్తారు? మిగతా వారు అంతా పార్టీ కోసం కష్టపడిన వారిని పక్కన పెడతారు.... ఇదేనా మన నాయకుడు నందమూరి బాలకృష్ణ ,టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, మచ్చలేని...



### హిందూపూర్ నియోజకవర్గం

అన్ని రంగాల్లోనూ అభివృద్ధి వైపు తీసుకొని పోయి..నా మహనుబహుదు,మహోన్నతమైన వ్యక్తికి వీరు చెడ్డ పేరు తెస్తున్నారు...అని కొంతమంది నాయకులు మాట్లాడుకుంటున్నారు.ఇదిలాగే కొనసాగితే.... పార్టీకే చెడ్డరావడం ఖాయం అంటున్నారు..

## సంసిద్ సతీష్ రెడ్డి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



వేంపల్లి (కదిలించే వార్త) జనవరి 08: సతీష్ రెడ్డి సంషీద్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తల్లిదండ్రులు మరియు అధ్యాపకులు సంతోషంగా గడిపారు విద్యార్థుల నృత్య ప్రదర్శనలు విద్యార్థుల తల్లిదండ్రులను అధ్యాపకులను ఆకట్టుకున్నాయి. పతంగుల ఆట పిల్లల ఉత్సాహాన్ని మరింత పేంచింది. మహిళ సృజనాత్మకతను చూపించాయి భోగిమంట పిల్లలకు సాంప్రదాయాల విలువను గుర్తుచేసింది. ఈ సందడిలో తల్లిదండ్రుల హాజరు ప్రత్యేక వారు పిల్లల ప్రతిభను చూసి ఎంతో గర్వంగా ఆనందించారు ఈ సందర్భంగా పాఠశాలల యాజమాన్యం సంక్రాంతి పండుగ గొప్పతనాన్ని గురు చేస్తూ సంప్రదాయాలు సంస్కృతి పట్ల ప్రేమ పెంపొందించుకోవాలనే సందేశాన్ని అందించారు సంక్రాంతి పండుగ అందరికీ సంతోషాలు ఆనందాలు నింపాలి అని పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ వైస్ ప్రిన్సిపల్ పరిమళాదేవి కృతజ్ఞతలు తెలిపారు

## కరవుతో అనంతపురం

## జిల్లా రైతులు సర్వం నష్టపోయారు.

### -కనీసం పశుగ్రాసం కూడా ఈసారి దక్కలేదు.

### -మా జిల్లా రైతులకు రూ.112 కోట్లు ఇచ్చి ఆదుకోండి.

### -కరవు బృందానికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి.



అనంతపురం (కదిలించే వార్త) జనవరి 08: తీవ్ర వర్షాభావం, కరవు పరిస్థితుల కారణంగా అనంతపురం జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోయారని.. వారిని ఆదుకోవాలని కేంద్ర కరవు బృందానికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. రాప్తాడు ప్రాంతంలో పర్యటిస్తున్న కేంద్ర కరవు బృందాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడి వెంకటశివుడు యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులతో తీవ్రంగా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. అనంతపురం జిల్లాలో ఈ ఖరీఫ్‌లో వర్షాభావ పరిస్థితులతో అన్ని రకాల పంటలు దెబ్బతిన్నాయన్నారు. జిల్లాలో ప్రధాన పంట అయిన వేరుశనగతో పాటు ఇతర పంటలు కీలక దశలు ఉన్న సమయంలో వర్షం కరవక ఒకసారి, మరోసారి భారీ వర్షాలు కురిసి ఇంకోసారి దెబ్బతీశాయన్నారు. పంట చేతికొచ్చే దశలో సకాలంలో వర్షాలు కురవకపోవడంతో వచ్చిన కొద్దిపాటి దిగుబడి కూడా తడిసిపోయిందన్నారు. వర్షానికి తడిసిన వేరుసనగ దుంగలు కుళ్లిపోయి పశుగ్రాసానికి పనికిరాకుండా పోయాయన్నారు. ముఖ్యంగా వేరుశనగ పంటకు కీలకమైన సమయాల్లో వర్షం కురవకపోవడంతో మొగ్గలు, కాయలు కట్టే దశలో వేరుశనగ పంట దిగుబడి పూర్తిగా దెబ్బతినడంతో జిల్లాలోని రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అదే విధంగా వేరుశనగతో పాటు ఇతర పంటల కీలక దశల్లో వర్షాలు ఎక్కువై పంటల దిగుబడి బాగా తగ్గిపోయిందన్నారు. ఇలా జిల్లాలోని అన్ని మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులతో రైతులు తీవ్రంగా నష్టపోయారని కేంద్ర బృందానికి వివరించారు. జిల్లా అధికారులు శాఖల వారీగా గత ఖరీఫ్ సీజన్‌లో అన్ని మండలాల్లో పంట నష్టపరిహారం కోసం రూ.112.05 కోట్ల వరకు ఆర్థిక సహాయం అందించాలని నివేదిక ఇచ్చారన్నారు. రైతులను వీలైనంత వరకు ఆర్థికంగా ఆదుకోకపోతే.. ఆ ప్రభావం ఈ ఏడాది కూడా ఉంటుందని వివరించారు. జిల్లాలో ప్రకటించిన కరువు మండలాల్లోనే కాకుండా పంటలు పూర్తిగా దెబ్బతిన్న మిగిలిన మండలాల్లో కూడా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి వారికి విజ్ఞప్తి చేశారు..

## మన్నీల గ్రామంలో ఇంటర్

## మినిస్ట్రియల్ సెంట్రల్ టీం పర్యటన





అనంతపురం (కదిలించే వార్త) జనవరి 08: అనంతపురం మండలం మన్నీల గ్రామంలో బుధవారం మధ్యాహ్నం పర్యటించిన ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం సభ్యులు అండర్ సెక్రెటరీ (ఐ.ఎఫ్.డి), రూరల్ డెవలప్మెంట్ జయంతి కనోజియా, హైదరాబాద్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ కె .పొన్నుసామి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, తదితరులు.. ముందుగా ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా కరువు పరిస్థితిని ఇంటర్ మినిస్ట్రీరియల్ సెంట్రల్ టీంకి వివరించిన జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు.. కార్యక్రమంలో పాల్గొన్న అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆర్డీవో కేశవనాయుడు, గ్రామ సర్పంచ్ త్రిలోక్ నాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, సిపిఓ అశోక్ కుమార్, ఉద్యాన శాఖ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, వ్యవసాయ సంబంధిత శాఖ అధికారులు, రైతులు, తదితరులు..

# కసాపురం ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు.



కసాపురం (కదిలించే వార్త) జనవరి 08: శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు మహా మహా అద్భుతంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు ఉ. 6 నుండి రాత్రి 10 గం.వరకు జరుగుతాయని కసాపురం గుంటకల్ పట్టణ పల్లె ప్రజలు కర్నూల్ జిల్లా కర్నాటక భక్తులు ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందాలని ఇదే మా ఆహ్వానంగా

## భావించాలని ప్రార్థిస్తూ



ఈరోజు ఆలయం ట్రస్ట్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి వైకుంఠ ఏకాదశి రోజు ఏర్పాట్లు గురించి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఎక్కడ ఇవ్వకుండా అల్పాహారం ప్రసాదాలు అన్న ప్రసాదం క్యూ లైన్ లో చేయాల్సిన ఏర్పాట్లు గురించి సాంస్కృతిక కార్యక్రమాలు హైదరాబాదు వారిచే దీక్షిత్తుల సుబ్రహ్మణ్యం శ్రీ కంఠ గాయకులు భక్తి గానాలహరి తో భక్తులకు కన్నుల విందు ఏర్పాటు చేయడం

## ఉత్తర ద్వారం దేవస్థానానికి ఉండడం






ఎక్కడ లేని స్వామి అమ్మవారిని రాత్రి 12 నుంచి ఉ. 5 గం. సంవత్సరంలో ఒక్కసారి తెరచు మోక్షద్వారం దేవాను దేవతలు దర్శించు ద్వారం ఉండటం( గడప )దర్శనం ఉ. నుండి భక్తులకు ఏర్పాటు చేయడం ఈ దేవస్థానం విశిష్టత ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్ష కార్యదర్శులు శంకర మురారి కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు. అనంతరం తలారి శకుం తలమ్మ పరశురాముడు మాట్లాడుతూ ఈరోజు లక్ష్మి నారాయణ స్వామి దేవస్థానం కసాపురంలో వెలయడం మనందరి భాగ్యంగా భావిస్తూ ఎన్నో జన్మల భక్తుల పుణ్యం పలం దేవస్థానం భూమి పూజ నుండి నేటి వరకు భక్తి శ్రద్ధలతో4 సం.లు ఒక యజ్ఞం తపస్సు మాదిరిగా ఆలయ పనులు మరియు నిర్మాణంలోనే (నిత్య అన్నదానం)నిత్య అన్న ప్రసాద వితరణ10.1.25 కు 2 సం. కాలం ప్రతిరోజు 300 మందికి పైన నిత్య అన్న ప్రసాదం స్వీకరిస్తున్నారని తెలియజేయడానికి సంతోషిస్తూ శ్రీ లక్ష్మి నారాయణ స్వామి వెన్నంటు ఉండి ఇంతటి కార్యం దిగ్విజయంగా జరిగిందని సంతోషంగా తెలియజేస్తూ ప్రతిష్ట 10 నెలలు కాలంలోనే ప్రజలకు భక్తులకు అనుకున్న వారి కోరికలన్నీ నెరవేరుచున్నాయి అని తెలుపుతూ భక్తులు వారి ముడుపులు దేవస్థానానికి ఇవ్వడం జరుగుతుంది 14 భూమండలాలకు ఆదిదేవుడు సర్వంతమైన సృష్టి లయకారుడైన జగన్నాథ స్వామి దేవాలయం మనం దర్శించడం అసలైన ముక్కోటి వైకుంఠం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దర్శించి మోక్షం పొందాలని తెలిపారు.

# రాష్ట్రానికి ఇవాళ చరిత్రలో మిగిలి పోయే రోజన్న సీఎం చంద్రబాబు

**ఇలాంటి శుభదినం తన జీవితంలో, రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిదని వెల్లడి**




ఇవాళ విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న రోడ్ షో అదిరిపోయిందని, బ్రహ్మాండంగా జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ రోజు మన రాష్ట్రానికి చరిత్రలో మిగిలిపోయే రోజు అని అభివర్ణించారు. ప్రధాని చేతుల మీదుగా రూ.2,08,548 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఇవాళ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశాం అని వెల్లడించారు. ఇలాంటి శుభదినం నా జీవితంలో, ఆంధ్రరాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా జరిగిందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో అండగా ఉన్న ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని పేర్కొన్నారు. "చిరకాల వాంఛ అయిన విశాఖ రైల్వే జోన్ కు గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రధానమంత్రి ఆశీస్సులతో విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అయ్యాయి. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్ కోసం రూ.1877 కోట్ల పెట్టుబడి పెడుతున్నాం. కృష్ణపట్నం వద్ద క్రిష్ సిటీ కోసం రూ.2,300 కోట్ల పెట్టుబడులు పెడుతున్నాం. రూ.6,177 కోట్లతో ఏడు రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశాం. మూడు రైల్వే ప్రాజెక్టులు ప్రారంభిస్తున్నాం. ఏడు జాతీయ రహదారులకు ప్రారంభోత్సవం చేస్తున్నాం. మా ప్రభుత్వం వచ్చి ఏడు నెలలే అయింది. ఎన్నికలయ్యాక మోదీ మొదటిసారిగా రాష్ట్రానికి వచ్చారు. రావడంతోనే రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారంటే... ఆంధ్ర రాష్ట్రమంతా వినిపించేలా గట్టిగా చప్పట్లు కొట్టి ఆయనను అభినందించాలి. అనునిత్యం అండగా నిలుస్తూ, అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తున్న వ్యక్తి నరేంద్ర మోదీ. మోదీ అభిమానం ఉత్తరాదికే పరిమితం అని కొందరు మాట్లాడుతున్నారు... కానీ దేశం, ప్రపంచం మొత్తం మెచ్చే నాయకుడు ప్రధాని మోదీ. మొన్నటి ఎన్నికల్లో మోదీ, మిత్రుడు పవన్ కల్యాణ్, నేను కలిశాం. నేను నాలుగున్నర దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నాను. కానీ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ కూడా ఇంత భారీ స్థాయిలో గెలవలేదు. 93 శాతం స్ట్రయిక్ రేట్, 57 శాతం ఓట్లేశారు, 175కి 164 సీట్లు గెలిచాం. 25కి 21 పార్లమెంటు సీట్లు గెలిచాం. భవిష్యత్తులో ఎప్పుడూ కూడా ఏపీలో ఈ కాంబినేషన్ ఉంటుంది... దేశ రాజకీయాల్లో మోదీనే ప్రధానిగా ఉంటారు. ఇటీవల హర్యానాలో, మహారాష్ట్రలో ఎన్నికలు జరిగాయి... ఈ రెండు చోట్ల ఎన్డీయే కూటమి తిరుగులేని విజయం సాధించింది. రేపు ఢిల్లీ ఎన్నికలు వస్తున్నాయి.... రాసిపెట్టుకోండి.... ఢిల్లీలో గెలవబోయేది ఎన్డీయే. దానికి కారణం నరేంద్ర మోదీ. దేశం కోసం పనిచేస్తే ప్రజలందరూ వెంట నిలుస్తారు. ఇందుకు ఇవాల్టి సభలో మోదీ మోదీ నినాదాలే అందుకు నిదర్శనం. సంస్కరణలు, సుపరిపాలనతో దేశాన్ని మోదీ ముందుకు తీసుకువెళుతున్నారు. పీఎం కిసాన్ కింద రైతులకు ఏడాది రూ.6 వేలు ఇస్తున్నారు. కొవిడ్ సమయంలో ప్రారంభించిన రూ.5 కేజీల బియ్యం పథకాన్ని ఇవాళ కూడా కొనసాగిస్తున్నారు. దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చడానికి మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా, గతి శక్తి వంటి విప్లవాత్మక కార్యక్రమాలతో దేశాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. ఇళ్లు లేని కోట్లాది పేదలకు ఇళ్లు కట్టించారు. జనవరి 1న ప్రత్యేకంగా క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి నేను రైతులతోనే ఉంటాను అని చెప్పిన వ్యక్తి నరేంద్ర మోదీ. నాలుగు కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా పీఎం ఫసల్ బీమా పథకం అమలు చేస్తున్నారు. రూ.3,850 కోట్లతో ఎరువుల సబ్సిడీ కొనసాగించాలని క్యాబినెట్ లో నిర్ణయించారు. పేదల కోసం పీఎం సూర్యఘర్, కుసుమ్ వంటి పథకాలు తీసుకువచ్చారు. ఎవరి ఇంటిపై వారే సౌర శక్తిని ఉపయోగించుకుని కరెంటు తయారుచేసుకునే పథకాలు ఇవి. భవిష్యత్తులో కరెంటు చార్జీల భారం లేకుండా పేదలకు అండగా నిలిచే పథకాలు తీసుకువచ్చారు. ఇవన్నీ ఏడు నెలల్లో చేయగలిగారు. వారి విధానం... సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్... ఇదే నినాదంతో ముందుకు వెళుతున్నారు. 2014లో భారత ఆర్థిక వ్యవస్థ 11వ స్థానంలో ఉంటే, ఇప్పుడు ఐదో స్థానంలో ఉంది. 2029కి మూడో స్థానంలోకి వచ్చే భారతదేశం... 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థికవ్యవస్థగా ఎదుగుతుంది. ఇది వేరేవాళ్లకు సాధ్యం కాదు... ఒక్క నరేంద్ర మోదీకే సాధ్యం. మన రాష్ట్రానికి వస్తే... విభజన జరిగినప్పుడు న్యాయం జరగలేదని చెప్పి, న్యాయం చేయాలని చర్యలు తీసుకున్న వ్యక్తి మోదీ. పోలవరం పూర్తి కావాలంటే తెలంగాణలోని ఏడు మండలాలు ఆంధ్రప్రదేశ్ కు ఇవ్వాలని చెప్పి, ఆ ఏడు మండలాలు ఇచ్చిన తర్వాతే పార్లమెంటు సమావేశాలు పెట్టిన వ్యక్తి మోదీ. 2014-19లో ఐఐటీ, ఐఐఎం, నిట్, ఎయిమ్స్, ట్రైబల్ వర్సిటీ, సెంట్రల్ వర్సిటీ... ఇవన్నీ నరేంద్ర మోదీ నాయకత్వంలోనే వచ్చాయి. ఏపీలో అనేక పథకాలు తీసుకువచ్చాం. త్వరలోనే మెగా డీఎస్సీ ఇంటర్వ్యూలకు పిలుస్తాం. ఇవన్నీ కాకుండా సూపర్ సిక్స్ హామీలన్నీ పూర్తి చేసే బాధ్యత ఎన్డీయే సర్కారు తీసుకుంటుంది. సమస్యలు ఉన్నాయి, కష్టాలు ఉన్నాయి... అన్నింటినీ అధిగమిస్తాం. అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండు కూడా సుపరిపాలనతో ముందుకు తీసుకెళతాం. రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయి. అటు కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ మన బ్రాండ్ ఇమేజి పెంచుకుంటున్నాం. దేశానికి ముంబయి ఎలా ఆర్థిక రాజధానిగా ఉందో, విశాఖ మన రాష్ట్రానికి ఆర్థిక రాజధాని. ఇవాళ అరకు కాఫీ వరల్డ్ ఫేమస్ అయిందంటే మన ప్రధాని చూపించిన చొరవే కారణం. మోదీ సర్... మీరే నాకు ఎల్లప్పుడూ స్ఫూర్తి. నాడు అమరావతికి మీరు శంకుస్థాపన చేశారు. ఆనాడు ఎక్కడ అమరావతి ఆగిపోయిందో అక్కడ్నుంచే ముందుకు తీసుకెళుతున్నాం. కలను నిజం చేస్తాం" అని చంద్రబాబు వివరించారు.

# నేను ప్రభుత్వ బడుల్లో చదువుకుని ఈ స్థాయి వచ్చాను.

-అక్కడున్న కష్టాలు ఏంటో నాకు తెలుసు..
ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.

-సాంఘిక సంక్షేమ హాస్టళ్లో చేపట్టిన
పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవంలో దగ్గుపాటి.

-విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు
నారా లోకేష్ శ్రీకారం చుట్టారు.

-ప్రతి పాఠశాల, వసతి గృహంలో ఒక
కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేస్తామన్న ఎమ్మెల్యే

అనంతపురం(కదిలించే వార్త) జనవరి 08: నేను కూడా ప్రభుత్వ బడుల్లో చదువుకుని ఈ స్థాయికి వచ్చానని.. అక్కడున్న కష్టాలేంటో నాకు బాగా తెలుసునని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చేపట్టిన పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. గిల్డ్ ఆఫ్ సర్వీస్ పాఠశాల పక్కన ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహంలో చేపట్టిన పనులు పూర్తైన సందర్భంగా ఆయన వాటిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. వసతి గృహంలో ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయన్నది ఆయన పరిశీలించారు. అలాగే విద్యార్థులనడిగి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ 40సంవత్సరాల క్రితం ఈ బిల్డింగ్ కట్టారని.. ఇప్పటి వరకు ఎలాంటి దీని గురించి పట్టించుకున్న వారు ఎవరూ లేరన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. అందునా విద్యాశాఖ బాధ్యతలు నారా లోకేష్ తీసుకున్న తర్వాత ఇలాంటి పనులు



జరుగుతున్నాయన్నారు. ఆయన విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తున్నారని.. విదేశాల తరహాలో పాఠశాలలు ఎలా ఉన్నాయో.. మన ప్రభుత్వ బడుల్ని కూడా అలానే మార్చాలన్నది ఆయన



తపిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ప్రతి జిల్లాలోనూ ఒక పాఠశాల విజిట్ చేస్తున్నారని.. మన జిల్లాలో ఫిబ్రవరిలో ఆయన పర్యటన ఉండొచ్చన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మంత్రి నారా లోకేష్ సారథ్యంలో దాదాపు ఇక్కడ 22.75 లక్షలతో అనంతపురంలో పునరుద్ధరణ పనులు చేపట్టారన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం చూస్తే కోటి 15 లక్షలతో... మొత్తం జిల్లా వ్యాప్తంగా 501పాఠశాలల్లో



పునరుద్దరణ పనులు చేస్తున్నట్టు వివరించారు. ఇవే కాకుండా ఇంకా బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్ వసతి గృహాల్లో కోట్ల రూపాయలతో పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. ఇక నుంచి ప్రభుత్వ పాఠశాలలు, వసతి



గృహాల్లో సడన్ విజిట్స్ ఉంటాయని తెలిపారు. విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా.. ఒక కంప్లైంట్ బాక్స్ పెట్టబోతున్నారని.. ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. వసతి గృహంలో ఆర్ఓ ప్లాంట్లు చెడిపోయిందని చెప్పగా.. వాటిని వెంటనే రిపైర్ చేయిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు..

# అట్టహాసంగా డాకూ మహారాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు ఏర్పాట్లు.

-ఉదయం నుంచి ఏర్పాట్లను
పర్యవేక్షించిన ఎమ్మెల్యే దగ్గుపాటి.

-ఎమ్మెల్యే ఎంఎస్ రాజుతో పాటు కీలక
నాయకులంతా ఈవెంట్ పై ఫోకస్.

-చిత్రయూనిట్, అభిమాన సంఘాల
రాకతో సందడి వాతావరణం.

-అభిమానుల, కార్యకర్తలకు ఇబ్బందులు
లేకుండా ఏర్పాట్లు.. ఎమ్మెల్యే దగ్గుపాటి.

-నేను కూడా బాలక్రిష్ణ అభిమానినే.. ఫస్ట్
డే ఫస్ట్ షో చూసేవాణ్ణి.

-ఈవెంట్ కు వచ్చే ప్రతి ఒక్కరూ
క్రమశిక్షణతో సహకరించాలని విజ్ఞప్తి.



అనంతపురం (కదిలించే వార్త) జనవరి 08: సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ నటించిన డాకూ మహారాజ్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు అనంతపురం నగరంలో భారీ స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. నగరంలో శ్రీనగర్ కాలనీలో



అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలో ఈ ఈవెంట్ గురువారం సాయంత్రం జరగనుంది. ఈ కార్యక్రమంలో హీరో బాలక్రిష్ణతో పాటు ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేష్, హీరోయిన్లు, ఇతర సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొనున్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ శాఖతో పాటు ఇతర విభాగాల వారు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. చిత్ర యునిట్ ఈవెంట్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. అర్బన్ నియోజకవర్గంలో ఈవెంట్ జరుగుతుండటంతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ఈవెంట్ ను గ్రాండ్ సక్సెస్ చేయాలన్న ఉద్దేశ్యంతో క్యాడర్ ను మొత్తం అప్రమత్తం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన పలు సార్లు మైదానాన్ని పరిశీలించారు. వీఐపీ గ్యాలరీలు, తారలు, ప్రజాప్రతినిధులు ఎంట్రీ అయ్యే మార్గాలను ఆయన పరిశీలించారు. అలాగే అభిమానుల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీలను కూడా చూశారు. జిల్లా ఎస్పీ జగదీష్ తో ఈవెంట్ కు సంబంధించి పలు అంశాల గురించి చర్చించారు. మరోవైపు చిత్ర యూనిట్, అభిమాన సంఘాల వారు పెద్ద ఎత్తున రావడం సందడి మొదలైంది. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు జిరాయతి గౌస్ మొద్దిన్, ఎన్ బికె హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్, ఇతర టీడీపీ నాయకులంతా ఈవెంట్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గంలో జరుగుతున్న ఈవెంట్ కావడంతో తాము ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు చెప్పారు. నేను కూడా మొదటి నుంచి బాలక్రిష్ణ అభిమానని.. ఏ సినిమా అయిన మొదటి నుంచే మొదటి షోనే చూడాల్సిందేనన్నారు. ఇప్పుడు అలాంటి నాయకుడి సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ మా నియోజకవర్గంలో జరగడం సంతోషంగా ఉందన్నారు. ఈవెంట్ కు మంత్రి నారా లోకేష్ తో పాటు తారలంతా వస్తున్న నేపథ్యంలో తగిన భద్రతా ఏర్పాట్లు చేశారన్నారు. అయితే అభిమానులు, కార్యకర్తలు స్వీయ నియంత్రణ పాటించాలన్నారు. ముఖ్యంగా పాస్ ఉంటేనే ఇక్కడ అనుమతి ఉంటుందన్నారు. ఎవరూ తోపులాటలు కానీ లేదా ఇతర హడావుడి




చేయవద్దన్నారు. ఇటీవల జరిగిన కొన్ని ఈవెంట్స్ లో జరిగిన పరిణామాలు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. అభిమానులు స్వీయ నియంత్రణ పాటించాలని.. క్రమ శిక్షణతో ఈవెంట్ ను సక్సెస్ చేసి అనంతపురంకి మంచి తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు..

# వైకుంఠద్వారము శ్రీవారి దర్శనము ప్రారంభం

**శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానము**



కదిరి పట్టణం, (కదిలించే వార్త) జనవరి 08: ప్రహ్లద సమేత స్వయంభూగా వేలశియున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానము కదిరి పట్టణము, శ్రీసత్యసాయి జిల్లా., ఆంధ్రప్రదేశ్ ఫోన్ నెం: 08494 - 221066, 221366 వైకుంఠద్వారములో 10.01.2025 వతేది తెల్లవారుజామున 3.30 గంటల నుండి శ్రీవారి దర్శనము ప్రారంభమగును నవ నరసింహుని క్షేత్రములలో కెల్ల భక్త ప్రహ్లాద సమేతముగా స్వయంభూగా



వేలశియున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయము, చారిత్రాత్మకంగా వాసికెక్కిన ప్రశిద్ధిమైన వైష్ణవ క్షేత్రం.శ్రీమన్నారాయడు (ఖాద్రీ నృసింహుడు) వైకుంఠ ద్వారా (ఉత్తర రాజగోపురము) ఉత్తర ద్వారములో శ్రీదేవి భుదేవి సమేతముగా వసంత వల్లభుల స్వామి వార్ల దర్శనము ముక్కోటి ఏకాదశి పండుగ



సందర్భముగా శుక్రవారము రాత్రి 1.30 ఆలయం తలుపులు తెరచి, శ్రీవారి పాత్రశుద్ధి గావించి ధనుర్మాస కైంకర్యములు 2.00 గంటలకు పూర్తి చేసి ప్రాతః కాల నివేదన బలిహరణము





పరివార దేవతామూర్తుల ఆరగింపుగావించి ఉత్తర, దక్షణ గోపురముల మంటప పుణ్యావచనము, శ్రీవారిని తిరుచ్చియందు వేంచేపచేసి అలంకరణ గావించి ఉత్తర ద్వారములో శ్రీస్వామి వారిని తెల్లవారుజామున 10.01.2025 వ తేదీ శుక్రవారము తెల్లవారుజామున 3.00 గంటలకు వేంచేయిపుచేసి మహామంగళ



హారతి అనతరము భక్తులకు 3.30 గంటల తరువాత ఉత్తరద్వార



దర్శనం చేసుకునేందుకు ఏర్పాటు చేయడమైనది. కావున యావన్మంది భక్తులు తెలియజేయునది ఏమనగా ముక్కోటి ఏకాదశి పండుగా సందర్భముగా శ్రీస్వామి వారిని దర్శించుకొనుటకు ఉచిత దర్శనము, పత్యేక దర్శనము క్యూలైన్లు వేరువేరుగా ఏర్పాటుచేయడమైనది. భక్తులందరూ శ్రీస్వామి వారి దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావలసినదిగా వెండిదండి శ్రీనివాసరెడ్డి, కార్యనిర్వహణాధికారి తెలపడమైనది అన్నారు.

# నెల్లూరు జిల్లా వైసీపీ నేతలతో జగన్ సమావేశం

**రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని విమర్శలు**

**చంద్రబాబు దుర్మార్గపు పాలనలో మనం ప్రజలకు అండగా ఉండాలని పిలుపు**

**జనవరి నెలాఖరు లేదా ఫిబ్రవరి నుంచి జిల్లాల పర్యటనకు వస్తానని వెల్లడి**

వైసీపీ అధినేత జగన్ ఇవాళ తాడేపల్లిలో నెల్లూరు జిల్లా వైసీపీ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని, చంద్రబాబు దుర్మార్గపు పరిపాలన వల్ల మనం ప్రజలకు తోడుగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మన పాలనలో అన్నీ ఇంటివద్దనే డోర్ డెలివరీ చేశాం... కానీ ఇప్పుడు ప్రజలు టీడీపీ నాయకుల వద్దకు తిరగాల్సిన పరిస్థితి వచ్చిందని జగన్ వ్యాఖ్యానించారు. ఇలాంటి సమయంలో మనమంతా ప్రజలకు అండగా నిలవాలని నేతలకు కర్తవ్యబోధ చేశారు. తాను కూడా ప్రజల్లోకి వస్తానని జగన్ వెల్లడించారు. జనవరి నెలాఖరు నుంచి లేదా ఫిబ్రవరి నుంచి జిల్లాల పర్యటనకు వస్తానని ప్రకటించారు. ప్రతి వారంలో 3 రోజులు ఒక పార్లమెంటు స్థానంలో మకాం వేస్తానని, ప్రతి రోజు రెండు అసెంబ్లీ నియోజకవర్గాల కార్యకర్తలతో సమావేశమవుతానని వెల్లడించారు. బూత్ స్థాయి నుంచి ప్రతి కమిటీ బలోపేతం కావాలని, సోషల్ మీడియాను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. ఇవాళ మనం కేవలం చంద్రబాబుతోనే యుద్ధం చేయడంలేదు,

# ఇండియా' కూటమి గెలిస్తే... హిందువులు రెండో తరగతి పౌరులే..



ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లు రద్దు చేస్తారుమొత్తం రిజర్వేషన్లు ముస్లింలకే కట్టబెడతారుఉత్తరప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో మోదీమీర్జాపూర్/ దేవరియా: దేశంలో మతపరంగా మెజార్టీగా ఉన్న ప్రజలను(హిందువులు) రెండో తరగతి పౌరులుగా మార్చేందుకు ప్రతిపక్ష 'ఇండియా' కూటమిలోని పార్టీలు కుట్ర పన్నుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. ఓటు బ్యాంక్‌కు మతపరంగా రిజర్వేషన్లు కట్టబెట్టడమే లక్ష్యంగా రాజ్యాంగాన్ని మార్చేందుకు పథకం రచిస్తున్నాయని ధ్వజమెత్తారు. ఆదివారం ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్, ఘోసీ, దేవరియాలో ఎన్నికల ప్రచార సభల్లో ప్రధానమంత్రి మాట్లాడారు. ప్రతిపక్షాలు దేశంలో కులాల మధ్య చిచ్చు పెడుతున్నాయని మండిపడ్డారు. వేర్వేరు కులాలు పరస్పరం కొట్టుకొనేలా చేయడమే ఇండియా కూటమి ధ్యేయంగా మారిపోయిందన్నారు. కులాలను బలహీనపర్చి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. బహిరంగ సభల్లో మోదీ ఇంకా ఏం మాట్లాడారంటే..రాజ్యాంగాన్ని మళ్లీ రాస్తారు..''ప్రతిపక్షాలు సాగిస్తున్న కుట్రల గురించి ప్రజలను హెచ్చరించడానికే ఈ రోజు పూర్వాంచల్‌కు వచ్చా. విపక్ష కూటమికి అధికారం కట్టబెడితే మొదట రాజ్యాంగాన్ని మార్చేస్తారు. మతపరంగా రిజర్వేషన్లు ఇవ్వడానికి వీలుగా రాజ్యాంగాన్ని మళ్లీ రాస్తారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లు రద్దు చేస్తారు. మొత్తం రిజర్వేషన్లు ముస్లింలకే కట్టబెడతారు. ముస్లింలను రాత్రికి రాత్రే ఓబీసీ కేటగిరీలో చేరుస్తారు. ఓబీసీ కేటగిరీ కింద వారికి రిజర్వేషన్లు కల్పిస్తారు. మెజార్టీ ప్రజలను రెండో తరగతి పౌరులుగా మార్చేయాలని కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు భావిస్తున్నాయి. ఇంతకంటే అన్యాయం ఉంటుందా? 2014 కంటే ముందు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాత్రికి రాత్రే చట్టాన్ని మార్చేసింది. పలు పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలను మైనార్టీ విద్యాసంస్థలుగా గుర్తించింది. దాంతో ఆయా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు దక్కడం లేదు. అక్కడ కేవలం ముస్లింలకే ప్రవేశాలు లభిస్తున్నాయి. గిరిజనులు, దళితులు, వెనుకబడిన తరగతుల బిడ్డలకు ఇంతకంటే అన్యాయం ఇంకేదైనా ఉంటుందా? మాడోసారీ మాదే విజయంఒక మంచి ఇల్లు కట్టించాలంటే 10 మంది తాపీ మేస్త్రీలను నియమించుకుంటారా? అలా ఎవరూ చేయరు. ఒక్కరికే అప్పగిస్తారు. విపక్ష ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఐదేళ్లలో ఐదుగురు ప్రధానమంత్రులు వస్తారట! ఏడాదికొకరు అధికారంలో ఉంటారట! ఇదెక్కడి చోద్యం. ఇలా జరగడం ఏక్కడైనా ఉందా? పదవి కాపాడుకోవడానికి ఆరాటపడే ప్రధానమంత్రి ఇక ప్రజలకేం చేస్తారు. దేశాన్ని బలోపేతం చేయగలరా? బలమైన దేశం కోసం బలమైన ప్రధాని కావాలని ప్రజలు నిర్ణయించుకున్నారు. మాకు రెండుసార్లు అధికారం అప్పగించారు. మూడోసారి కూడా మమ్మల్ని గెలిపించబోతున్నారు. ఓడిపోయేవారికి ఓటు వేసి ఓటు వృథా చేసుకోవద్దని ప్రజలు నిర్ణయానికొచ్చారు" అని మోదీ స్పష్టం చేశారు. ఛాయ్ కప్పులు కడుగుతూ...బాల్యంలో ఛాయ్ కప్పులు, ప్లేట్లు కడుగుతూ, కస్టమర్లకు ఛాయ్‌లు అందిస్తూ పెరిగానని ప్రధాని మోదీ అన్నారు. ఛాయ్‌కి, తనకు మధ్య లోతైన అనుబంధం ఉందని చెప్పారు.

# ఫింగర్ ప్రింట్స్ లేకున్నా ఆధార్ నమోదు చేసుకోవచ్చు.. ఎలాగంటే..?!




ఇప్పుడు బ్యాంకు ఖాతా ప్రారంభించాలన్నా, పాన్ కార్డు తీసుకోవాలన్నా.. ఏదైనా ప్రభుత్వ పథకం నుంచి లబ్ధి పొందాలన్నా ఆధార్ కార్డు తప్పనిసరి. ఆధార్ కార్డు కోసం ప్రతి ఒక్కరి నుంచి ఐరిస్, ఫింగర్ ప్రింట్స్ తీసుకుంటారు. అయితే, కొందరు ఫింగర్ ప్రింట్స్ ఇవ్వలేకపోవచ్చు. అటువంటి వారు ఐరిస్ ద్వారా ఆధార్ కార్డు కోసం పేరు నమోదు చేసుకోవచ్చునని కేంద్రం ఆదేశించింది. ఆధార్ కార్డు జారీకి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేసింది. కేరళలో పీ జోస్ అనే మహిళకు చేతి వేళ్లు లేకపోవడంతో ఆధార్ కార్డు పొందలేకపోయింది. దీనిపై కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ రియాక్టయ్యారు. అంగ వైకల్యం ఉన్నా, వేలి ముద్రలు సరిగ్గా పడకపోయినా, బయో మెట్రిక్ కోసం ఐరిస్ ఆధారంగా ఆధార్ కార్డు జారీ చేయాలని తెలిపారు. బయో మెట్రిక్ ఆధారాలు సమర్పించడం సాధ్యం కాని పరిస్థితుల్లో ఇతర ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆధార్ కార్డు జారీ చేయాలని దేశంలోని ఆధార్ సేవా కేంద్రాలకు సూచనలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో భారత్ విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఉడాయ్) సిబ్బంది.. సదరు పీ జోస్ ఇంటికెళ్లి ఆమెకు ఆధార్ కార్డు జారీ చేసినట్లు తెలిపింది. ఇంతకుముందే ఐరిస్, వేలి ముద్రలు సమర్పించలేని వారిలో అర్హులకు ఆధార్ కార్డు జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిబంధనలు విడుదల చేసింది. ఈ రెండు ఆధారాలు సమర్పించలేని వారు.. అందుకు కారణాలు తెలుపుతూ ఫోటో ద్వారా నమోదు చేసుకోవచ్చు.

# వర్చువల్ క్రెడిట్ కార్డులు.. ఎలా వినియోగించాలో తెలుసా..?




వర్చువల్ క్రెడిట్ కార్డులంటే డిజిటల్ క్రెడిట్ కార్డులు. ఇవి ఆన్‌లైన్‌లో లభిస్తాయి. వీటికి భౌతిక రూపం ఉండదు. అయినప్పటికీ సాధారణ క్రెడిట్, డెబిట్ కార్డులవలే కార్డు నంబర్, సీవీవీ, వ్యాలిడిటీ తేదీలుంటాయి. ఈ వివరాలన్నీ కూడా మీకు ఆన్‌లైన్‌లోనే అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం చాలా ప్రధాన క్రెడిట్ కార్డు జారీదారులు ఈ వర్చువల్ క్రెడిట్ కార్డులను అందిస్తున్నారు. అయితే వినియోగదారులు వీటిని ఆన్‌లైన్ లావాదేవీల్లోనే వాడుకోగలరు. ఫీచర్లు–లాభాలువర్చువల్ క్రెడిట్ కార్డులు వన్–టైమ్ యూసేజ్ ఆప్షన్‌తో వస్తాయి. ఒకసారి వచ్చిన కార్డు నంబర్‌తో 24 గంటల నుంచి 48 గంటల వరకు మాత్రమే లావాదేవీలు జరుపగలం. దుర్వినియోగం, దొంగతనం వంటి సమస్యలను వీటి ద్వారా కస్టమర్లు అధిగమించగలరు. ఒకవేళ ఈ కార్డు తమకు అక్కర్లేదనుకుంటే కార్డుహోల్డర్లు క్యాన్సిల్ చేసుకోవచ్చు. లేదా బ్లాక్ చేసుకోవచ్చు. ఎలా పనిచేస్తుంది? వర్చువల్ క్రెడిట్ కార్డు అనేది మీ దగ్గరున్న క్రెడిట్ కార్డుకు ఆన్‌లైన్ రూపం. దీనికో యూనిక్ క్రెడిట్ కార్డు నంబర్ ఉంటుంది. మీ ఒరిజినల్ క్రెడిట్ కార్డు వివరాలు తెలుపకుండానే దాని ద్వారా ఆన్‌లైన్ కొనుగోళు చేపట్టవచ్చు. వన్–టైమ్ కోడ్‌తో ఇది పనిచేస్తుంది. తొలుత కార్డు నంబర్‌ను ఇన్‌పుట్ చేయాలి. ఆపై వ్యాలిడిటీని ఎంటర్ చేయాలి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చిన ఓటీపీతో వెరిఫై చేసుకొని లావాదేవీని పూర్తిచేయవచ్చు.

# లాభాల స్వీకరణకు అవకాశం




మార్కెట్‌పల్స్‌జిగత వారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలను అందుకున్నాయి. ఆటుపోట్ల నడుమ మదుపరులు పెట్టుబడులకే మొగ్గారు. దీంతో అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,404.45 పాయింట్లు ఎగబాకి 75,410.39 వద్ద స్థిరపడింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 455.10 పాయింట్లు అందుకుని 22,957.10 దగ్గర నిలిచింది. ఈ క్రమంలో సూచీలు దాదాపు ఆల్‌టైమ్ హైల్లో ఉన్నందున ఇన్వెస్టర్లు పెట్టుబడుల ఉపసంహరణ దిశగా అడుగులు వేసేందుకు ఆస్కారమున్నది. ఇప్పటిదాకా వచ్చిన లాభాలను ఒడిసి పట్టుకునేందుకు ఈ వారం అమ్మకాలకు దిగవచ్చన్న అంచనాలు మెజారిటీ నిపుణుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ సరళి.. మార్కెట్ ట్రేడింగ్‌ను ఇతర అంశాల కంటే ఎక్కువగా ప్రభావితం చేయవచ్చు. ఫలితంగా కొత్తగా పెట్టుబడులు పెట్టాలనుకునేవారు వేచిచూసే ధోరణిని అవలంభించవచ్చు. అయినప్పటికీ ఆయా రంగాల షేర్లలో పెట్టుబడులకూ దిగే వీలున్నదని మార్కెట్ విశ్లేషకులు చెప్తున్నారు. ఇక గ్లోబల్ స్టాక్ మార్కెట్లు, విదేశీ సంస్థాగత మదుపరుల పెట్టుబడులు, అంతర్జాతీయ పరిణామాలు ఎప్పట్లాగే ఈ వారం కూడా భారతీయ స్టాక్ మార్కెట్ల తీరును నిర్దేశించనున్నాయి. అమ్మకాల ఒత్తిడి ఎదురైతే నిఫ్టీకి 22,700 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,500 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం 23,300–23,500 మధ్యకు నిఫ్టీ వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

# రిటైర్మెంట్‌కు ఏది ఉత్తమం.. ఎలాంటి ప్రణాళిక వేసుకోవాలి




మనలో చాలామంది పదవీ విరమణ తర్వాత ప్రశాంతమైన జీవితాన్ని గడిపేందుకు.. ముందుగానే రిటైర్మెంట్ ప్రణాళికల్ని వేస్తూంటారు. కానీ ఇందుకు ఏ మార్గాన్ని ఎంచుకోవాలో మాత్రం తెలియక సతమతమవుతూంటారు. అలాంటివారిలో ఎక్కువమంది పీపీఎఫ్, ఈపీఎఫ్, ఎన్‌పీఎస్‌ల్లో దేన్ని ఎంచుకుంటే మెరుగైన రాబడుల్ని పొందవచ్చో తెలియక ఇబ్బంది పడుతూండటం కనిపిస్తుంది. అయితే 2009లో సాధారణ ప్రజానీకానికి సైతం అందుబాటులోకి వచ్చిన పెట్టుబడి సాధనం ఎన్‌పీఎస్ ఆకర్షణీయమని చెప్పుకోవచ్చు. నేషనల్ పెన్షన్ స్కీంఎన్‌పీఎస్ అనేది ఓ ప్రభుత్వ స్పాన్సర్డ్ పెన్షన్ స్కీం. పదవీ విరమణ తర్వాత ఆదాయాన్ని అందిస్తుంది. ఈక్విటీ, కార్పొరేట్ బాండ్లు, ప్రభుత్వ సెక్యూరిటీలు ఇలా మనం ఎంచుకున్న పెట్టుబడి మార్గాన్నిబట్టి వివిధ స్థాయిల్లో రాబడులు పొందవచ్చు. ఐటీ చట్టంలోని సెక్షన్ 80సీ, 80సీసీడీ కింద పన్ను ప్రయోజనాలనూ అందుకోవచ్చు. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌పీపీఎఫ్ అనేది ప్రభుత్వ దీర్ఘకాలిక పెట్టుబడి పథకం. 15 ఏండ్ల మెచ్యూరిటీ వ్యవధితో, నిర్దిష్ట రాబడులను అందిస్తుంది. ఐటీ చట్టంలోని సెక్షన్ 80సీ కింద పీపీఎఫ్ విరాళాలకు పన్ను మినహాయింపులు వర్తిస్తాయి. ఏటా రూ. 1.5 లక్షలదాకా పెట్టుబడులపై పన్ను మినహాయింపుంటుంది. ఇక ఐదేండ్లు పూర్తయితే అవసరముంటే పీపీఎఫ్ ఖాతాల నుంచి కొంత నగదునూ ఉపసంహరించుకోవచ్చు. ఎంప్లాయా ప్రావిడెంట్ ఫండ్‌ఈపీఎఫ్ అనేది రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీం. వేతన జీవులకు ఇది ఎంతో పరిచయమున్న పథకం. ఇందులోకి అటు ఉద్యోగి, ఇటు సంస్థ నుంచి నెలనెలా కొంత నగదు మొత్తాలు వెళ్తాయి. వీటిపై స్థిరమైన వడ్డీరేటు ఉంటుంది. ఐటీ చట్టంలోని సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపులుంటాయి. ఏటా రూ. 2.5 లక్షల వరకు పెట్టుబడులపై పన్ను ప్రోత్సాహకాలు లభిస్తాయి. పీఎఫ్ ఖాతాల నుంచి విద్య, గృహ, వైద్య అవసరాలకు నగదును ఉపసంహరించుకోవచ్చు. చరిత్ర ఇలా..ఎన్‌పీఎస్‌తో పోల్చితే పీపీఎఫ్, ఈపీఎఫ్‌లకు ఏండ్ల తరబడి చరిత్ర ఉన్నది. ఎప్పట్నుంచో పీపీఎఫ్, ఈపీఎఫ్‌లు పెట్టుబడి సాధనాలుగా ఉంటున్నాయి. వాటికి సురక్షితమైన పెట్టుబడులు, స్థిరమైన రాబడుల ముద్రపడింది. ఇవి రుణ సాధనాల్లో పెట్టుబడులు పెడుతాయి. అయితే నేటి యువతరంలో ఎన్‌పీఎస్ పెట్టుబడులు ఎంతో ప్రాచుర్యాన్ని పొందుతున్నాయి. కారణం ఇవి స్టాక్ మార్కెట్ రిలేటెడ్ ఇన్వెస్ట్‌మెంట్స్‌గా ఉన్నాయి. దీంతో రాబడులు అధికంగా, ఆకర్షణీయంగా ఉంటున్నాయి. ఇక కేవలం 25 శాతం ఈక్విటీ కేటాయింపులతో గడిచిన 15 ఏండ్లలో పీపీఎఫ్, ఈపీఎఫ్ కన్నా ఎక్కువ మొత్తంలో ఎన్‌పీఎస్‌లో రాబడుల్ని ఇన్వెస్టర్లు అందుకున్నట్టు గణాంకాలు సైతం చెప్తున్నాయి. వ్యత్యాసం..పీపీఎఫ్: నిర్ధిష్ట రిటర్నులుంటాయి. పన్ను ప్రయోజనాలు, స్వల్ప మొత్తాల ఉపసంహరణలకు వీలున్నది. సురక్షిత పెట్టుబడులను కోరుకునేవారికి ఇవి ఉత్తమంఈపీఎఫ్: మీరు ఉద్యోగులైతే మీ జీతాల్లో నుంచే ఆటోమేటిగ్గా నగదు మొత్తాలను తీసుకోవడం జరుగుతుంది. ఇందులో పొదుపునకు గ్యారంటీడ్ రిటర్న్స్, పన్ను ప్రయోజనాలుంటాయి. ఎన్‌పీఎస్: ఈక్విటీ ఆప్షన్ల వల్ల అధిక రిటర్న్స్‌కు వీలున్నది. మీరు ఎంచుకునే పెట్టుబడులనుబట్టి అదనపు పన్ను ప్రయోజనాలు, ఫ్లెక్సిబులిటీ ఉంటుంది. అయితే మార్కెట్ రిస్క్‌కు లోబడి పెట్టుబడులుంటాయి. రిటైర్మెంట్‌కు ముందు ఉపసంహరణ ఆప్షన్లూ పరిమితంగానే ఉంటాయి. అయినప్పటికీ ఐటీ చట్టంలోని సెక్షన్ 80 సీసీడీ (1బీ) కింద పన్ను చెల్లింపుల్లో అదనంగా రూ. 50,000 వరకు క్లెయిం చేసుకునే వెసులుబాటున్నది. ఇది పీపీఎఫ్, ఈపీఎఫ్‌ల్లో లభిస్తున్న రూ. 1.5 లక్షలకు అదనం. ఇక ఆటోమేటిక్ రీబ్యాలెన్సింగ్ సదుపాయం కూడా ఉన్నది. చివరగా..మార్కెట్ రిస్క్‌లతో ఎన్‌పీఎస్ పెట్టుబడులు ముడిపడి ఉంటాయి. కాబట్టి నిపుణుల సలహాతో ముందుకెళ్తే మరింత ప్రయోజనాలను ఇన్వెస్టర్లు అందుకునే వీలున్నది. ఇదీ సంగతి..మీకు 30 ఏండ్లనుకుందాం. మరో 30 ఏండ్లకు రిటైర్మెంట్ వయసు వస్తుంది. ఈ సమయంలో మీ పదవీ విరమణ నిధి కోసం పీపీఎఫ్, ఈపీఎఫ్ కంటే ఎన్‌పీఎస్ ఉత్తమమైనదని చెప్పవచ్చు. స్టాక్ మార్కెట్లలో స్వల్పకాలిక



పెట్టుబడుల కన్నా, దీర్ఘకాలిక పెట్టుబడులే లాభదాయకంగా ఉంటాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఎఫ్‌డీలు), బాండ్ల కన్నా ఎక్కువ ప్రయోజనాన్ని పొందవచ్చు. ఉదాహరణకు: ఏటా లక్ష రూపాయలను మీరు పెట్టుబడిగా పెట్టారనుకుందాం. పీపీఎఫ్/ఈపీఎఫ్ (ఫిక్స్‌డ్ రిటర్న్స్)లోనైతే 7.1 శాతం, 8.15 శాతం చొప్పున వడ్డీ వస్తుంది. దాంతో 30 ఏండ్ల తర్వాత దాదాపు రూ. 94 లక్షలను అదనంగా పొందవచ్చు. వార్షిక చక్రవడ్డీ లాభాన్ని అందుకోవచ్చు. ఎన్‌పీఎస్ (ఈక్విటీతో)లోనైతే సగటున 10 శాతం రిటర్న్స్‌ను అంచనా వేయవచ్చు. 30 ఏండ్ల తర్వాత గరిష్ఠంగా రూ. 3.43 కోట్లను అందుకునే అవకాశాలున్నాయి. వార్షిక చక్రవృద్ధిని అధికంగా చూడవచ్చు. దీంతో రిటైర్మెంట్ కార్పస్‌కు ఎన్‌పీఎస్ లాభదాయకమైనదని భావించవచ్చు.

# ఐటీ సెక్షన్ 139(9) ఏమిటి?

## డిఫెక్టివ్ రిటర్న్ నోటీసులు వస్తే ఏం చేయాలి

ఆదాయ పన్ను రిటర్న్ (ఐటీఆర్)ల్లో తప్పులు జరుగుతూనే ఉంటాయి. అందుకే ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలి. కానీ కొందరు సమయం లేకపోవడం వల్లనో, ఇతర పనుల ఒత్తిడి కారణంగానో ఐటీఆర్‌లను పరిశీలించకుండానే దాఖలు చేస్తూంటారు. అలాంటప్పుడు దాన్ని 'డిఫెక్టివ్ రిటర్న్'గా పరిగణిస్తారు. ఐటీ చట్టంలోని సెక్షన్ 139(9) కింద ఆదాయ పన్ను శాఖ.. సదరు ఐటీఆర్‌ను దాఖలు చేసినవారికి నోటీసులనూ పంపుతుంది.

## డిఫెక్టివ్ రిటర్న్ నోటీసు ఎలా వస్తుంది?

మీ ఐటీఆర్‌లో ఐటీ శాఖ అధికారులు తప్పుల్ని గుర్తిస్తే.. దాన్ని డిఫెక్టివ్ రిటర్న్‌గా చూస్తారు. సమాచార లోపం, గణాంకాల పొరబాట్లు, ఇతరత్రా తప్పులున్నందుకు నోటీసులిస్తారు. వీటినే డిఫెక్టివ్ రిటర్న్ నోటీసులంటారు. సంబంధిత మదింపు సంవత్సరానికిగాను మీ పాన్ నంబర్‌నుద్దేశిస్తూ ఈ నోటీసును మీ రిజిస్టర్డ్ ఈ-మెయిల్ ఐడీకి పంపుతారు. ఐటీ శాఖ ఈ-ఫైలింగ్ పోర్టల్‌లోనూ ఇది ఉంటుంది. ఈ నోటీస్.. పాస్‌వర్డ్‌తో ఉంటుంది. మీ పాన్ నంబర్, మీరు పుట్టిన తేదీయే పాస్‌వర్డ్. ఉదాహరణకు మీ పాన్ నంబర్ మీరు పుట్టిన తేదీ




12/12/1990. అప్పుడు మీ పాస్‌వర్డ్ ఈ కారణాలతో..

- అనెగ్జర్స్, స్టేట్‌మెంట్స్, అన్ని వనరుల నుంచి ఆదాయం వంటి తప్పనిసరి కాలమ్‌లను పూరించకపోతే అసెసింగ్ ఆఫీసర్ డిఫెక్టివ్ రిటర్న్ నోటీసులను ఇచ్చేందుకు వీలున్నది.
- ఐటీఆర్‌లో టీడీఎస్, టీసీఎస్, అడ్వాన్స్ ట్యాక్స్ లేదా సెల్ఫ్–అసెస్‌మెంట్ ట్యాక్స్‌లకు సంబంధించి చెల్లించిన పన్నుల వివరాలు లేకపోతే నోటీసులు వస్తాయి.
- టీడీఎస్–ఆదాయం సరిపోల్చలేని విధంగా ఉన్నా, బుక్‌కీపింగ్ సమస్యలున్నా, ఐటీ ఆడిట్‌కు సంబంధించి అభ్యంతరాలున్నా, ఐటీఆర్–పాన్ కార్డుల్లోని పేర్లలో తేడాలున్నా నోటీసులు తప్పవు.

సమయంలోగా స్పందించాలి

డిఫెక్టివ్ రిటర్న్ నోటీసుల వల్ల ఐటీఆర్ దాఖలుదారులు తాము చేసిన తప్పులకు నష్టపోకుండా ఉండేందుకు వీలుంటుంది. అయితే సకాలంలో ఈ నోటీసులకు స్పందించకపోతే మాత్రం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. వాస్తవానికి నోటీసు వచ్చిన 15 రోజుల్లోగా బదులివ్వాలి. ఒకవేళ ఈలోగా పని పూర్తి కాకుంటే కాలవ్యవధిని పొడిగించాలని విజ్ఞప్తి చేసుకోవచ్చు. అప్పటికీ పూర్తికాకపోతే మీరు దాఖలు చేసిన ఐటీఆర్‌ను పరిగణనలోకి తీసుకోరు. ఫలితంగా మీకేమైనా రిఫండ్స్ రావాల్సి ఉంటే ఆగిపోతాయి. అంతేగాక ఆలస్యానికిగాను వడ్డీ, జరిమానాల్నీ

# అందరికీ ఒకే పన్ను.. మోదీ సర్కార్ మళ్లీ వస్తే భారీ మార్పులు తప్పవు!

ఎన్నికల ఫలితాలకుతోడు.. ఇప్పుడు మదుపరులకు మరో భయం జత కలిసింది. ఈ నెలారంభంలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,100 పాయింట్లు నష్టపోయిన విషయం తెలిసిందే. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల తర్వాత కేంద్రంలో మరోమారు బీజేపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తే దేశంలో ప్రస్తుతం అమలవుతున్న పన్నుల విధానంలో భారీ మార్పులకే ఆదాయ పన్ను (ఐటీ) శాఖ సిద్ధమవబోతున్నదన్న అంచనాలే ఇందుకు కారణం. పన్ను మినహాయింపులకు కోతలు పెట్టడం, జరిమానాలను ఇంకా పెంచడమేగాక.. అన్ని తరగతులవారికీ ఒకే పన్ను పడేలా ఐటీ శాఖ ముందుకెళ్తోందని అంటున్నారు మరి. ప్రస్తుతం భారత్‌లో ఆదాయాన్నిబట్టి రకరకాల పన్ను శ్లాబులున్న విషయం తెలిసిందే.

**ఈక్విటీ ఇన్వెస్టర్లకు దెబ్బ**

ఐటీ శాఖ తీసుకురావాలని చూస్తున్న మార్పులు వాస్తవ రూపం దాల్చితే.. దేశీయ స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టే మదుపరులకు పెద్ద దెబ్బేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రుణ మార్కెట్లలో మదుపు చేస్తున్నవారితో పోల్చితే ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టేవారికి వివిధ పన్ను ప్రోత్సాహకాలు లభిస్తుండటమే ఇందుకు కారణంగా వారు చెప్తున్నారు. పన్ను ప్రయోజనాలే లేకపోతే చాలామంది స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులకు ముందుకు రాలేరని అంటున్నారు. కాబట్టి పన్ను విధానాల్లో మార్పులు స్టాక్ మార్కెట్ల నష్టాలకు దారితీస్తాయని కూడా మెజారిటీ ఎక్స్‌పర్ట్స్ హెచ్చరిస్తున్నారు. మరోవైపు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ అంచనాలను కొట్టిపారేస్తున్నా.. ఇన్వెస్టర్లలో ఇప్పటికే నెలకొన్న భయాలు మాత్రం వీడటం లేదు.

**ప్రస్తుతానికైతే..**

ప్రస్తుతం స్టాక్స్, ఈక్విటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్స్‌లో




పెట్టుబడులపై ఏడాదిలోపే లాభాలను అందుకుంటే మదుపరులు దానిలో 15 శాతం స్వల్పకాలిక మూలధన లాభాల పన్ను (ఎస్‌టీసీజీ)గా చెల్లించాల్సి వస్తున్నది. పెట్టుబడులు పెట్టిన ఏడాది తర్వాత లాభాలను ఆర్జిస్తే అందులో 10 శాతాన్ని దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను (ఎల్‌టీసీజీ)గా కట్టాల్సి వస్తున్నది. ఇక ఒక్కో క్యాపిటల్ అసెట్‌కు ఒక్కోలా ఈ క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ పడుతున్నది. జూలైలో రాబోయే కేంద్ర బడ్జెట్‌లో మూలధన లాభాల పన్నులో ఏమైనా మార్పులుంటే.. భారతీయ మార్కెట్లలో దిద్దుబాటుకు అవకాశం ఉంటుంది. ఎన్నికల్లో బీజేపీ సాధించే సీట్లు కూడా స్టాక్ మార్కెట్లను నిర్దేశించగలవు. అయితే ఎన్నికల ఫలితం ఎలాగున్నా.. పన్ను విధానంలో మార్పులు మాత్రం భారీ నష్టాలకే దారి తీయగలవు. అదీగాక రిటైల్ ఇన్వెస్టర్లకు క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్‌ను పెంచాలన్న ప్రతిపాదన కూడా వినిపిస్తున్నది. ఏమైనా పన్నుల భారం పెరిగితే మదుపరులు ఒక్కసారిగా అమ్మకాల ఒత్తిడికి లోనుకావచ్చు. 2004లో బీజేపీ ప్రభుత్వం ఓటమిపాలైతే కేవలం రెండు సెషన్లలో మార్కెట్లు 17 శాతానికిపైగా క్షీణించాయి. ఈసారి బీజేపీ ఓడిపోయినా ఆ స్థాయి నష్టాలు రాకపోవచ్చుగానీ.. క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్‌ను సవరిస్తే మాత్రం అంతకన్నా ఎక్కువ నష్టాలు వాటిల్లుతాయని చెప్పవచ్చు.

–క్రిస్టోఫర్ వుడ్, జెఫెరీస్ బ్రోకరేజీ నిపుణుడు

# రిలయన్స్ పవర్ నష్టం 397 కోట్లు




రిలయన్స్ పవర్ లిమిటెడ్ నష్టాల పరంపర కొనసాగుతున్నది. మార్చితో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థకు రూ. 397.66 కోట్ల నష్టం వచ్చింది. ఇంధనం కోసం పెట్టే ఖర్చులు అధికం కావడం వల్లనే నష్టాలు వచ్చాయని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. కంపెనీ ఆదాయం రూ. 1,853.42 కోట్ల నుంచి రూ. 2,193.85 కోట్లకు పెరిగాయి. చమురు కోసం అయ్యే ఖర్చు రూ. 823.47 కోట్ల నుంచి రూ. 953.67 కోట్లకు పెరిగినట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. ప్రస్తుతం సంస్థ 6 వేల మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నది.

# వయాకామ్18-స్టార్ ఇండియా విలీనం!

## సీసీఐ అనుమతి కోరిన రిలయన్స్ ఇండస్ట్రీస్




మీడియా విభాగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ముకేశ్ అంబానీ మరో అడుగుముందుకేశారు. వయాకామ్ 18, స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లను విలీనానికి సంబంధించి కాంపిటేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) అనుమతి కోరారు. ఈ రెండు సంస్థలు విలీనమైన తర్వాత ఏర్పడే సంస్థ విలువ 8.5 బిలియన్ డాలర్లు. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన వయాకామ్ 18, ది వాల్ట్ డిస్నీ కంపెనీ(టీడబ్ల్యూడీసీ)కి చెందిన స్టార్ ఇండియాలను విలీనం చేయనుండటంతో జాయింట్ వెంచర్‌లో సరికొత్త సంస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. ఈ జాయింట్ వెంచర్‌తో ఏర్పాటుకానున్న సంస్థతో రిలయన్స్‌కు చెందిన ఇతర మీడియా వ్యాపారాలపై ఎలాంటి ప్రభావం చూపదని స్పష్టంచేసింది. టీవీ బ్రాడ్‌కాస్టింగ్‌తోపాటు ఓటీటీ ప్లాట్‌ఫాం సేవలను స్టార్ ఇండియా అందిస్తున్నది. అంతర్జాతీయ మీడియా దిగ్గజం వాల్ట్ డిస్నీ, రిలయన్స్ ఇండస్ట్రీలు తమ మీడియా సంస్థలను విలీనం చేస్తున్నట్లు ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ప్రకటించాయి. దీనికి నియంత్రణ మండళ్లు అనుమతించాల్సి ఉంటుంది. ఈ విలీనం తర్వాత ఏర్పడే సంస్థ దేశీయ మీడియా–ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో అతిపెద్ద సంస్థగా అవతరించనున్నది. ఈ సంస్థ చైర్మన్‌గా నీతా అంబానీ, వైస్ చైర్మన్‌గా ఉదయ్ శంకర్ వ్యవహరించనున్నారు. ఈ జాయింట్ వెంచర్‌లో రిలయన్స్‌కు 63.16 శాతం వాటా ఉండనుంగా, డిస్నీకి 36.84 శాతం వాటా ఉండనున్నది.

# హెచ్ఎంపీ వైరస్: దీనిని కోవిడ్-19 అంత సీరియస్‌గా తీసుకోవాలా?

**15 కీలక ప్రశ్నలు- సమాధానాలు**

**బెంగళూరులో ఇద్దరు చిన్నారులు, గుజరాత్‌లో మరో చిన్నారి హెచ్ఎంపీ వైరస్ బారిన పడ్డారు. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చలో ఉన్న హెచ్ఎంపీ వైరస్‌కు సంబంధించిన కొంత ముఖ్య సమాచారం గురించి తెలుసుకుందాం.**



### 1. హెచ్ఎంపీవీ పూర్తి పేరేంటి?

హెచ్ఎంపీవీ అంటే హ్యూమన్ మెటాన్యూమో వైరస్. రెస్పిరేటరీ సెన్సిషల్ వైరస్ (ఆర్ఎస్‌వీ)తో పాటు న్యూమోవిరిడే కుటుంబానికి చెందినదే ఈ వైరస్ అని అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపింది. 200 నుంచి 400 ఏళ్ల కిందట పక్షుల నుంచి ఈ వైరస్ పుట్టిందని సైన్స్ డైరెక్ట్ పేర్కొంది. కానీ, అప్పటి నుంచి ఈ వైరస్ పదేపదే పరిణామం చెందుతూ వచ్చింది. ప్రస్తుతం పక్షులకు ఈ వైరస్ సోకడం లేదు.

### 2. హెచ్ఎంపీవీ అంటే ఏంటి?

హ్యూమన్ మెటాన్యూమో వైరస్ (హెచ్ఎంపీవీ)ను తొలుత 2001లో నెదర్లాండ్స్‌లో గుర్తించారు. దీనివల్ల, జ్వరం, దగ్గు, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. ఇన్‌ఫెక్షన్ పెరుగుతున్నప్పుడు, బ్రాంకైటిస్ లేదా న్యుమోనియాకు కూడా కారణం కావొచ్చు. చిన్న పిల్లలు, పెద్దవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు దీనికి ఎక్కువగా ప్రభావితం కావొచ్చు.

### 3. భారత్‌లో ఎన్ని కేసులు నమోదయ్యాయి?

భారత్‌లో ఇప్పటి వరకు మూడు హ్యూమన్ మెటాన్యూమో వైరస్ (హెచ్ఎంపీవీ) కేసులు వెలుగులోకి వచ్చాయి. వాటిలో రెండు కేసులు బెంగళూరులో సాధారణ పరీక్షల సమయంలో ఐసీఎంఆర్ గుర్తించిందని ఎక్స్ వేదికగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గుజరాత్‌లో రెండు నెలల చిన్నారిలో ఈ వైరస్ లక్షణాలు కనబడినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య మంత్రి రుషికేశ్ పటేల్ తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు: ఫిబ్రవరి 5న పోలింగ్, 8న ఫలితాలు.. ఢిల్లీలో బీజేపీ ఎందుకు గెలవలేకపోతోంది. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిపై హెచ్ఎంపీవీ ఎక్కువ ప్రభావం చూపుతుంది

### 4. చైనాలో ఎన్ని కేసులు బయటపడ్డాయి?

చైనాలో హెచ్ఎంపీవీ కేసులు పెరుగుతున్నట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. కానీ, ఇప్పటి వరకు ఆ దేశంలో ఎన్నికేసులు నమోదయ్యాయో అధికారిక గణాంకాలు లేవు. చైనా ప్రభుత్వ వార్తా వెబ్‌సైట్ గ్లోబల్ టైమ్స్ పేర్కొన్న వివరాల ప్రకారం, ఉత్తర చైనాతో పాటు బీజింగ్, నైరుతి నగరం చాంగ్‌కింగ్, దక్షిణ చైనాలోని గ్వాంగ్‌డాంగ్ నగరంలో హెచ్ఎంపీవీ కేసులు నమోదవుతున్నట్లు తెలిసింది. చైనాలో డిసెంబర్ మూడో వారంలో, శ్వాసకోశ సంబంధిత వ్యాధుల వల్ల ఇబ్బంది పడుతున్న వారి సంఖ్య తీవ్రంగా పెరిగినట్లు చైనా ప్రభుత్వం ఓ ప్రకటన జారీ చేసిందని రాయిటర్స్ కథనం ఒకటి పేర్కొంది. నమోదవుతున్న కేసుల్లో రైనో వైరస్, హ్యూమన్ మెటాన్యూమో వైరస్ (హెచ్ఎంపీవీ) ఇన్‌ఫెక్షన్ కేసులు ఎక్కువగా ఉన్నట్టు రాయిటర్స్ తన రిపోర్టులో పేర్కొంది. ఈ ఇన్‌ఫెక్షన్ కేసులు ఎక్కువగా ఉత్తర ప్రావిన్స్‌లలో నమోదవుతున్నాయి. 14 ఏళ్ల లోపున్న చిన్నారులు ఎక్కువగా దీనికి ప్రభావితులు అవుతున్నారు. హ్యూమన్ మెటాన్యూమో వైరస్ మూలం గురించి ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం లేదని ఈ రిపోర్టు పేర్కొంది.

### 5. హెచ్ఎంపీ వైరస్ లక్షణాలు ఏంటి?

జ్వరం, దగ్గడం, ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వైరస్ తీవ్రమైతే బ్రాంకైటిస్ లేదా న్యుమోనియా వచ్చే ప్రమాదం ఇతర వైరస్‌లకు మాదిరిగానే ఇది కూడా శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లకు కారణమవుతుంది.

### 6. హెచ్ఎంపీ వైరస్ కొత్తదా?

హెచ్ఎంపీ వైరస్ కొత్తది కాదని ఢిల్లీలోని శ్రీ గంగారామ్ హాస్పిటల్ పిడియాట్రిక్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన డాక్టర్ సురేశ్ గుప్తా పీటీఐ వార్తా సంస్థకి చెప్పారు. గత 20 ఏళ్లుగా ప్రజలకు ఈ వైరస్ తెలుసని, శీతాకాలంలో, ఈ ఇన్‌ఫెక్షన్ కేసులు నమోదవుతుంటాయని, ఇది ఫ్లూ వైరస్ లాంటిదని తెలిపారు.

### 7. హెచ్ఎంపీ వైరస్‌ను ఎప్పుడు గుర్తించారు?

2001లో ఈ వైరస్‌ను మనుషుల్లో గుర్తించినట్టు అమెరికాకు సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) తెలిపింది.

### 8. హెచ్ఎంపీ వైరస్, కరోనాలాంటిదేనా?

హెచ్ఎంపీ వైరస్, కోవిడ్-19 రెండూ భిన్నమైనవని కేరళ వన్ హెల్త్ సెంటర్ ఫర్ నిపా రీసెర్చ్ అండ్ రెజిలియెన్స్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ టీఎస్ అనీశ్ చెప్పారు. "కోవిడ్-19 అప్పటికి కొత్త వైరస్. ఈ కారణంతో, ఇతర వైరస్‌ల మాదిరి దీన్ని ఎదుర్కొనే రోగనిరోధక శక్తి



ఏ వ్యక్తిలోనూ అప్పటికి లేదు." అని తెలిపారు. చైనాలో హెచ్ఎంపీవీ అవుట్‌బ్రేక్‌పై పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు చెబుతున్నట్లు సీబీఎస్ న్యూస్ పేర్కొంది. కరోనాలాగా ఇది కొత్తది కాదని, అంతుబట్టని అనారోగ్యమేమీ కాదని తెలిపింది. అయితే, హ్యూమన్ మెటాన్యూమో వైరస్, కోవిడ్-19 రెండూ కూడా అంటువ్యాధులే, శ్వాసకోశాన్ని దెబ్బతీస్తాయి. ఈ రెండింటి లక్షణాలు ఒకే విధంగా ఉన్నాయి. రెండు వైరస్‌లు ఒకే విధంగా వ్యాపిస్తాయి. కోవిడ్-19 లాగా కాకుండా హెచ్ఎంపీవీ చికిత్సకు యాంటీవైరల్ థెరపీ లేదా వ్యాక్సీన్ లేదు. హెచ్ఎంపీవీ అనేది సీజన్‌లలో వస్తుంటుంది. కోవిడ్-19 మాదిరిగా కాకుండా శీతాకాలం, వసంతకాలాల్లో ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తుంటాయి. కోవిడ్-19 తర్వాత కొన్ని దేశాలలో హెచ్ఎంపీవీ కేసులు మూడు రెట్లు పెరిగాయని అధ్యయనాలు చెప్పాయి. కోవిడ్-19 నివారణ చర్యలు అమల్లో ఉన్నప్పుడు ప్రజలు శ్వాసకోశానికి సంబంధించిన అన్ని రకాల జబ్బుల బారిన పడలేదు. కానీ, ఈ చర్యలు సడలించిన తర్వాత, హెచ్ఎంపీవీ వంటి శ్వాసకోశ వ్యాధులు రావడం మొదలైంది. పిల్లలకి ఐదేళ్లు, ఆపైన వయసు వచ్చిన తర్వాత ఈ వైరస్‌ను ఎదుర్కొనే పూర్తి రోగనిరోధక శక్తిని పొందుతారని డాక్టర్ అనీశ్, వెల్లూరులోని క్రిస్టియన్ మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గగన్‌దీప్ కాంగ్ చెప్పారు.

### 9. హెచ్ఎంపీ వైరస్ ప్రమాదకరమైనదా/ప్రాణాంతకమైనదా?

"ఈ వైరస్‌పై పెద్ద ఎత్తున పబ్లిసిటీ జరుగుతోంది. 15 నుంచి 16 ఏళ్ల కిందటే దీన్ని గుర్తించారు. ఇది సీజనల్ ఇన్‌ఫెక్షన్" అని ప్రముఖ వైరాలజిస్ట్ డాక్టర్ వి.రవి చెప్పారు. "ఇన్‌ఫ్లుయెంజా కేసులతో పాటు ఇది కూడా వస్తుంటుంది. పిల్లలు ఎక్కువగా దీని ప్రభావాన పడతారు." అని అన్నారు. భారత్‌లో నమోదవుతున్న హెచ్ఎంపీవీ అనేది జలుబు, ఫ్లూ వంటి లక్షణాలకు కారణమయ్యే సాధారణ వైరస్. భయపడాల్సిన పని లేదు. ఇది శ్వాసకోశ ఇబ్బందులు కలిగించే మామూలు వైరస్. తేలికపాటి లక్షణాలను కలిగి ఉంటుంది. సీజనల్ వ్యాధులను ఎదుర్కొనేందుకు వీలుగా దేశంలోని ఆసుపత్రులు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నాయి" అని హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ అతుల్ గోయెల్ అన్నారు.

### 10. హెచ్ఎంపీవీ ఎలా వ్యాపిస్తుంది?

హెచ్ఎంపీవీ ఒక అంటువ్యాధి. దగ్గడం, తుమ్మడం వల్ల నోటిలో నుంచి వచ్చే ఉమ్మి వల్ల ఇది వ్యాప్తి చెందుతుంది. కరచాలనం, కౌగిలించుకోవడం లేదా ఒకరినొకరు తాకడం వల్ల కూడా ఇది వ్యాప్తి చెందుతుంది. దగ్గు లేదా ముక్కు కారడం వల్ల ఏదైనా ఉపరితలంపై లాలాజలం పడినప్పుడు, వాటిని తాకిన చేతులతో ముఖం, ముక్కు, కన్ను, నోటిని ముట్టుకుంటే ఈ వైరస్ సోకుతుంది.

### 11. హెచ్ఎంపీవీతో మరణాల రేటు ఎలా ఉంటుంది?

అప్పటికే ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారికి అదనంగా హెచ్ఎంపీవీ సోకినట్లయితే మరణానికి దారి తీయవచ్చని సీడీసీ పేర్కొంది. లాన్సెట్ గ్లోబల్ హెల్త్ జర్నల్ 2021లో ప్రచురించిన ఒక కథనంలోని డేటా ప్రకారం, అయిదేళ్లలోపు చిన్నారుల్లో అక్యూట్ లోయర్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్‌తో సంభవించే మరణాల్లో ఒక శాతం మరణాలకు హెచ్ఎంపీవీ కారణం. 'ఆంధ్రా కశ్మీర్' లంబసింగిలో జీరో డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవడానికి కారణం ఇదే.

### 12. హెచ్ఎంపీవీ సోకకుండా నిరోధక శక్తిని పొందడం ఎలా?

హెచ్ఎంపీవీ కొత్త వైరస్ కాదని దశాబ్దాలుగా ఇది ఉనికిలో ఉందని సింగపూర్‌లోని ఇన్‌ఫెక్షియస్ డిసీజెస్ ఫిజీషియన్ సు లి యాంగ్ చెప్పారు. గతంలో తీసుకున్న చర్యల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరూ ఈ వైరస్‌ను తట్టుకునేలా ఒకస్థాయి ఇమ్యూనిటీతో ఉన్నారని వెల్లడించారు. అయితే, ఫ్లూ, కోవిడ్, ఆర్ఎస్‌వీల మీద పని చేసేలా ప్రత్యేక వ్యాక్సీన్ ఉన్నట్లుగా హెచ్ఎంపీవీకి లేకపోవడం వల్ల టీకా ద్వారా రోగనిరోధక శక్తిని పొందే అవకాశం లేదని వైద్యనిపుణులు అంటున్నారు.

### 13. హెచ్ఎంపీ వైరస్ లక్షణాలు ఎన్ని రోజులు ఉంటాయి?

ఈ వైరస్ ఇంక్యుబేషన్ పీరియడ్ సాధారణంగా మూడు నుంచి ఆరు రోజులు ఉంటుంది. అనారోగ్యం స్వల్ప కాలం ఉండొచ్చు, దీర్ఘకాలం కూడా ఉండొచ్చు. ఇది ఇన్‌ఫెక్షన్ తీవ్రతను బట్టి ఉంటుంది.

### 14. ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలి?

బహిరంగ ప్రదేశాల్లో, రద్దీగా ఉండే చోట మాస్కులు ధరించాలి. ఎప్పటికప్పుడు చేతుల్ని శుభ్రం చేసుకోవాలి. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండి త్వరగా అనారోగ్యానికి గురయ్యేవారు బయట ఎక్కువగా తిరగకపోవడం మంచిది. ఫ్లూ వ్యాక్సీన్ తీసుకోవడం మంచిది.

### 15. కోలుకోవడానికి ఎన్ని రోజులు పడుతుంది?

వైరస్ లక్షణాలు తీవ్రంగా లేకపోతే సాధారణంగా రెండు నుంచి వారం రోజుల్లో హెచ్ఎంపీవీ నుంచి కోలుకోవచ్చు. దగ్గు తగ్గడానికి కాస్త ఎక్కువ సమయం పడుతుంది.

# ఆంధ్రప్రదేశ్ తీర రేఖ పొడవు ఎందుకు పెరిగింది ? ఎలా సాధ్యమైంది...



ఆంధ్రప్రదేశ్ తీరం పొడవెంత ? ఈ ప్రశ్న పోటీ పరీక్షల్లో అడుగుతుండటం చూసే ఉంటారు. దానికి సమాధానం 973/974 కిలోమీటర్లు అని కూడా వినే ఉంటారు, చదివే ఉంటారు. కచ్చితంగా చెప్పాలంటే 973.70 కిలోమీటర్లు. కానీ.. ఇకపై ఈ సమాధానం తప్పు కావొచ్చు. దాని వల్ల ఒక మార్కును కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. ఎందుకంటే, ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం పొడవు పెరిగింది. అవును.. ఇది నిజం. అదేంటి, మనుషులు, మొక్కలు పొడవు పెరిగినట్లు.. తీర ప్రాంతాలు కూడా పొడవు పెరుగుతాయా? అదెలా సాధ్యం? సముద్ర శాస్త్ర అధ్యయన నిపుణులు ఏమంటున్నారు.

**తీరం పొడవు ఎంత పెరిగిందంటే..**

ఇండియన్ నేవల్ హైడ్రోగ్రాఫిక్ ఆఫీస్, సర్వే ఆఫ్ ఇండియా 1970లో దేశంలోని మొత్తం తీర ప్రాంతం పొడవును లెక్కించింది. అప్పటి డేటా ప్రకారం, దేశంలోని 9 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాల సముద్రతీరం పొడవు 7,516.6 కిలోమీటర్లుగా నిర్ధరించింది. ఇందులో, ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం పొడవు 973.70 కిలోమీటర్లుగా లెక్కతేల్చింది. తాజా గణాంకాల ప్రకారం, ఇప్పుడది 973.70 కిలోమీటర్ల నుంచి 1053.07 కిలోమీటర్లకు పెరిగింది. అంటే, తీరం పొడవు 79.37 కిలోమీటర్లు పెరిగింది. గతంతో పోలిస్తే 8.154 శాతం పెరిగింది. ఈ అంశంపై విశాఖలోని జాతీయ సముద్ర అధ్యయన విజ్ఞాన సంస్థ చీఫ్ సైంటిస్ట్ వీవీఎస్ఎస్ శర్మ బీబీసీతో మాట్లాడారు. "తాజాగా మరోమారు తీరప్రాంత లెక్కింపు జరిగింది. దీనిని రీ-కాలిక్యులేషనల్ లేదా రీ-వెరిఫికేషన్ అంటారు. ఇది నేషనల్ మారిటైం సెక్యూరిటీ కో-ఆర్డినేటర్ నిర్దేశించిన విధివిధానాల ప్రకారం జరుగుతుంది. ఈ వెరిఫికేషన్‌లో ఏపీ తీరం పొడవు 1053.07 కిలోమీటర్లుగా తేల్చారు. అలాగే, భారతదేశ తీరం పొడవు కూడా 11,098.81 కిలోమీటర్లుగా లెక్కించారు. గతంలో ఏపీ తీరం పొడవు 973.70 కిలోమీటర్లు కాగా, దేశంలో మొత్తం తీరప్రాంతం పొడవు 7,516 కిలోమీటర్లుగా ఉండేది" అని ఆయన చెప్పారు. తీరప్రాంతం పొడవు వాస్తవంగా పెరగదని.. కానీ లెక్కల్లో పెరిగిందని వీవీఎస్ఎస్ శర్మ చెప్పారు. అదెలా అంటే.. రీ-వెరిఫికేషన్ పేరుతో మళ్లీ తీరాన్ని కొలిచినప్పుడు దాని కొలతలు పెరిగాయని అన్నారు. "భారతదేశం తీరం పొడవు కానీ, ఆంధ్రప్రదేశ్ తీరం పొడవు కానీ నిజంగా పెరగలేదు. పెరగదు కూడా. కానీ, 1970లో చేసిన సర్వే లెక్కలతో పోల్చినప్పుడు.. ఇప్పుడు చేసిన సర్వే విధానం వల్ల కొలతలు మారాయి. అది కూడా ఎందుకంటే, 54 ఏళ్ల కిందట తీరప్రాంత కొలతలు తీసినప్పుడు ప్రతి 50 కిలోమీటర్లను ఒక యూనిట్‌గా తీసుకుని.. నిలువుగా కొలుచుకుంటూ పోయారు. కానీ, ఇప్పుడు టెక్నాలజీ బాగా పెరిగింది. ఈ టెక్నాలజీ సాయంతో నేషనల్ మారిటైమ్ సెక్యూరిటీ కో-ఆర్డినేటర్ విధానాల ప్రకారం ఇప్పుడు చేసిన రీ-వెరిఫికేషన్‌లో తీరాన్ని నిలువుగా కాకుండా.. ప్రతి మలుపు, ఎత్తుపల్లాలు, ఒంపులు.. ఇలా ఏ ఒక్కటీ వదిలిపెట్టకుండా ప్రతి అంగుళాన్ని పరిగణనలోకి తీసుకోవడంతో తీరం పొడవు పెరిగినట్లైంది" అని వీవీఎస్ఎస్ శర్మ చెప్పారు. "అంటే, వాస్తవానికి తీరం పెరగలేదు. కానీ, తీరం కొలతలు పెరిగాయి" అన్నారాయన. తాజా లెక్కల ప్రకారం భారతదేశ తీరప్రాంత పొడవు 48 శాతం పెరిగినట్లైంది. గతంలో 7,516.6 కిలోమీటర్లు ఉండగా.. ఇప్పుడది 11,098.81 కిలోమీటర్లకు పెరిగింది. కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి పరిధిలోని యానం, కరైకల్ తదితర తీరాల మొత్తం పొడవు 47 కిలోమీటర్ల నుంచి 42.65 కిలోమీటర్లకు తగ్గింది. ఏపీ: ఎనీ వేర్ రిజిస్ట్రేషన్ల పేరిట 100 కోట్లకుపైగా భూ దందా జరిగిందా, ప్రాథమిక నివేదికలో అధికారులు ఏం చెప్పారు.

**మూడో స్థానానికి ఏపీ..**

దేశంలోనే రెండో అత్యధిక తీరప్రాంతం కలిగిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉండేది. కానీ, ఇప్పుడు కాదు. ఏపీ స్థానంలోకి తమిళనాడు వచ్చి చేరింది. ఏపీ మూడో స్థానంలో ఉంది. తాజాగా జరిగిన రీ-వెరిఫికేషన్‌లో తమిళనాడు తీరం 906.90 కిలోమీటర్ల నుంచి 1068.69 కిలోమీటర్లకి పెరిగినట్లు లెక్కతేలింది. దీంతో ఏపీ రికార్డు మూడో స్థానానికి మారింది. కానీ, గుజరాత్ మాత్రం అప్పుడు, ఇప్పుడు కూడా పొడవైన తీరప్రాంతం కలిగిన రాష్ట్రంగా మొదటి స్థానంలో ఉంది. 1970 లెక్కల ప్రకారం గుజరాత్ తీరం 1214.70 కిలోమీటర్లు ఉండగా.. తాజాగా అది 2340.62 కిలోమీటర్లకు పెరిగింది. అంటే 92.69 శాతం పెరిగింది. దేశ భద్రత, ఇంధన భద్రతను పెంపొందించే లక్ష్యంతో నేషనల్ మారిటైమ్ సెక్యూరిటీ కోఆర్డినేటర్ (ఎన్ఎంఎస్‌సీ) వ్యవస్థని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సముద్ర రంగంలో దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి ఎన్ఎంఎస్‌సీని ఏర్పాటు చేసినట్లు కేంద్రం



ప్రకటించింది. సముద్ర వ్యవహారాలు, రక్షణ, సముద్ర వాణిజ్యం (బ్లూ ఎకనామీ) వంటి అంశాల నిర్వహణకు ఈ వ్యవస్థ పని చేస్తుంది. సమద్ర చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు దేశానికి సంబంధించిన సముద్ర కార్యకలాపాలను సమన్వయం చేయడాన్ని ఎన్ఎంఎస్‌సీ విధుల్లో చేర్చారు. అంతేకాకుండా, తీవ్రవాదం, పైరసీ, మాదకద్రవ్యాలు, అక్రమ ఆయుధాల రవాణా, దేశీయ జలాల్లో అక్రమంగా చేపలు పట్టడం వంటి చర్యలను ఎప్పటికప్పుడు పసిగట్టి, వాటిని నిలువరించే విధంగా చర్యలు చేపట్టనున్నారు.

## విమానం ల్యాండింగ్ గేర్‌లో రెండు మృతదేహాలు,

# హృదయం బద్ధలయిందన్న జెట్ బ్లూ ఎయిర్ వేస్

**ఈ ఘటనతో గుండె పగిలినట్లయిందని జెట్ బ్లూ ఆవేదన వ్యక్తంచేసింది.**



ఫ్లోరిడాలోని లాడర్‌డేల్ విమానాశ్రయంలో జెట్‌బ్లూ సంస్థ విమానంలోని ల్యాండింగ్ గేర్ కంపార్ట్‌మెంట్ ( విమానం ఎగిరాక దాని చక్రాలు ముడుచుకునే ప్రదేశం)లో ఇద్దరు వ్యక్తుల మృతదేహాలను గుర్తించినట్లు జెట్‌బ్లూ సంస్థ ప్రకటించింది. విమానం ల్యాండయిన తర్వాత సోమవారం రాత్రి నిర్వహించే రెగ్యులర్ తనిఖీల సందర్భంగా ఈ రెండు మృతదేహాలను గుర్తించినట్లు జెట్‌బ్లూ తెలిపింది. దీనిపై విచారణ జరుగుతోంది. "ఇది హృదయ విదారక సంఘటన. ఆ ఇద్దరు వ్యక్తులు విమానంలోకి ఎలా వచ్చారనే దానిపై విచారణ జరుగుతోంది" అని ఆ ప్రకటనలో వివరించింది.

**ల్యాండింగ్ గేర్‌లోకి ఎందుకెళ్లారు?**

ఎయిర్ బస్ సంస్థ తయారు చేసిన ఈ విమానం న్యూయార్క్‌లోని జాన్ ఎఫ్ కెన్నెడీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు బయలుదేరి రాత్రి 11 గంటలకు ల్యాండయింది. ఈ ఇద్దరు వ్యక్తులు విమానంలోకి ఎలా వచ్చారనేదానిపై స్థానిక పోలీసులు విచారణ జరుపుతున్నారు. వారిద్దరూ ఎలా చనిపోయారనేదానిపై మెడికల్ ఎగ్జామినర్ ఆఫీసు పోస్ట్ మార్టం నిర్వహిస్తోందని అమెరికాలో బీబీసీ భాగస్వామి సీబీఎస్ న్యూస్ తెలిపింది. రెండు వారాల కిందట క్రిస్మస్ వేడుకల సందర్భంగా హవాయి దీవులకు వచ్చిన యునైటెడ్ స్టేట్స్ విమానం ల్యాండింగ్ గేర్ కంపార్ట్‌మెంట్‌లో కూడా ఒక మృతదేహం లభించింది. ఆ వ్యక్తి ల్యాండింగ్ గేర్ కంపార్ట్‌మెంట్‌లోకి ఎలా వచ్చారు? ఎలా చనిపోయారన్న దాని గురించి అధికారులు ఇప్పటి వరకు చెప్పలేదు. విమానంలో ల్యాండింగ్ గేర్ కంపార్ట్‌మెంట్ చాలా ప్రమాదకరమైన ప్రాంతం. ఇక్కడ దాక్కున్న వారు తీవ్రమైన చలి బారిన పడే అవకాశం ఉంది. అలాగే ఆక్సిజన్ కూడా ఉండదు. ల్యాండింగ్ గేర్‌ను విమానంలోపలికి తీసుకున్న తర్వాత ఆ కంపార్ట్‌మెంట్‌లో దాక్కున్నవారు చక్రాల మధ్యన నలిగిపోయి చనిపోయే ప్రమాదముంది.

## ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన

# బౌద్ధస్తూపం పరిస్థితి ఇప్పుడెలా ఉంది?

**చుట్టూ పిచ్చి మొక్కలు.. సరైన రోడ్డు కాదు.. అసలు రోడ్డే లేదు.. లైట్లు అసలే లేవు.. కనీసం బోర్డు లేదు..దఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి బౌద్ధారామంగా చరిత్రకారులు పేర్కొనే చందవరం బౌద్ధక్షేత్రం వద్ద ప్రస్తుత పరిస్థితి ఇదీ..**



ఈ బౌద్ధ క్షేత్రం క్రీస్తుశకం రెండో శతాబ్దం కాలం నాటిదని చరిత్రకారులు చెబుతున్నారు. శాతవాహనుల పాలన కాలం నాటి నిర్మాణం ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ నది పక్కనే ఉన్న ఈ బౌద్ధ క్షేత్రం క్రీస్తుశకం రెండో శతాబ్దపు శాతవాహనుల పాలనాకాలం నాటి నిర్మాణంగా చరిత్రకారులు చెబుతున్నారు. ఉత్తర భారతదేశంలోని సాంచీస్తూపం తర్వాత దక్షిణ భారత దేశంలో అంతటి విశిష్టత ఈ స్తూపానికి ఉందని పురావస్తు శాఖ అధికారులు అంటున్నారు. బౌద్ధమతంలోని ప్రబలమైన హీనయానానికి ఈ క్షేత్రం సూచిక అని పురావస్తు శాఖ పేర్కొంటోంది. అప్పట్లో కాశీ నుంచి కంచికి ప్రయాణించే బౌద్ధ భిక్షువులు ఈ క్షేత్రాన్ని ఆరాధనా కేంద్రంగా , విశ్రాంతి స్థలంగా ఉపయోగించే వారని చెబుతున్నారు. బుద్ధుడి చితాభస్మం: హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు తరలింపు.

**ఈ స్తూపం ఎప్పుడు బయటపడింది?**

1965లో చందవరం గ్రామస్తులు ఊరికి సమీపంలోని సింగరకొండపై ఇళ్ల నిర్మాణం కోసం మట్టి తవ్వకాలు చేస్తుండగా ఈ బౌద్ధ స్తూపం బయటపడింది. 1972లో పురావస్తు శాఖ 92 ఎకరాల విస్తీర్ణంలోని ఈ బౌద్ధ క్షేత్రాన్ని స్వాధీనం చేసుకుంది. 300 అడుగుల ఎత్తు కొండపైన ఈ స్తూపం ఉంటుంది. 40 మీటర్ల వెడల్పు, 30 అడుగుల ఎత్తులో ఉంటుంది. ఈ నిర్మాణం మొత్తం మట్టితోనూ, పెద్దపెద్ద ఇటుకలతోనే ఉంటుంది. ఇక్కడి నిర్మాణంలోని ఇటుకలు 18/5 అంగుళాల పరిమాణంలో ఉంటాయి.

**ఈ బౌద్ధ స్తూపం విశిష్టత ఏంటంటే...?**

ఈ బౌద్ధ స్తూపం ప్రత్యేకత ఏమిటంటే ఇది మట్టితో కట్టిన ఏకైక స్తూపం, డబుల్ స్ట్రక్చర్. బౌద్ధ స్తూపానికి ఉత్తర భాగంలో 19 ధ్యానగదులు ఉన్నాయి. 16 పిల్లర్లు ఉన్నాయి. ఈ స్తూపం 120 అడుగుల వెడల్పు, 30 అడుగుల ఎత్తు చుట్టూ శిలాఫలకాలు ఉన్నాయి. ఆ ఫలకాల్లో బోధివృక్షం, సింహాసనం వంటి ఛాయలున్నాయి. ఉత్తర భాగంలో బుద్ధుని ధ్యానిస్తున్న శిలాఫలకం ఉంది. అందుకే దీన్ని హీనాయాన శాస్త్ర నిర్మాణంగా పిలుస్తారు. బౌద్ధ భిక్షువులు వారణాసి నుంచి కంచికి వెళ్లేందుకు, ధాన్యకటకమైన అమరావతి నుంచి పుష్పగిరి - కంచి - రామేశ్వరం మీదుగా శ్రీలంక వెళ్ళేందుకు లక్షల సంఖ్యలో కదిలేవారు. వీరందరికీ ఈ చందవరం బౌద్ధ ప్రదేశం ప్రధాన విశ్రాంతి కేంద్రంగా ఉపయోగపడేది. స్తూపం చుట్టూ.. బౌద్ధ భిక్షువులు విశ్రాంతి తీసుకున్న గదులు, ధ్యాన మందిరాలు, భిక్షువులు కొండపై వినియోగించిన నీరు కిందికి వెళ్ళేందుకు నిర్మించిన కాలువ, కొండపై వారు వినియోగించిన రోలు లాంటివి కూడా ఉన్నాయి. ఇవన్నీ పాలరాతితో తయారైనవే. ఇక్కడి స్తూపాలన్నీ బ్రాహ్మీ లిపిలో ఉన్న స్తూపాలేనని ఇక్కడ గైడ్‌గా పని చేస్తున్న యోహాన్, ప్రకాశం జిల్లాకు చెందిన చరిత్ర పరిశోధకుడు, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు జ్యోతి చంద్రమౌళి బీబీసీకి తెలిపారు. ఇంతటి విశిష్టత, వేల సంవత్సరాల చరిత్ర ఉన్న ఈ బౌద్ధారామాన్ని సంరక్షించుకోవాలని యోహాన్, చంద్రమౌళి కోరారు.

**మ్యూజియం, క్యాంటీన్ పరిస్థితి ఏమిటంటే..**

ఈ క్షేత్రానికి సంబంధించిన మ్యూజియంలో 2001, 2002 సంవత్సరాల్లో వరుసగా దొంగతనాలు జరిగి విలువైన బౌద్ధ కళాఖండాలు చోరీకి గురి కావడంతో మిగిలిన వాటిని దగ్గరలోని చందవరం గ్రామంలో భద్రపరిచారు. అప్పట్నుంచి ఈ మ్యూజియం నిరుపయోగంగానే ఉండిపోయింది. 2011లో అంటే దాదాపు 14 ఏళ్ల క్రితం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన క్యాంటీన్ ఇప్పటి వరకు ప్రారంభానికి కూడా నోచుకోలేదు.

**ఈ స్తూపం కళాఖండాలు ప్రస్తుతం ఎలా ఉన్నాయంటే...**

చందవరం పంచాయతీ కార్యాలయానికి చెందిన ఓ గదిలో కళాఖండాలను ఉంచారు. ఇందులో స్తూపం శిలాఫలకాలు, బోధి చెట్టు శిలాఫలకాలు, జాతక కథల చిత్రాలతో కూడిన ఫలకాలు, బుద్ధునికి ఇరువైపుల నిలిచి ఆరాధిస్తున్న దంపతుల శిల్పాలు ఉన్నాయి. అయితే అక్కడ కూడా వాటికి సరైన భద్రత, రక్షణలేవు. కాగా, గతంలో చోరీకి గురైన శిల్పాలు, కళాఖండాలు ఆస్ట్రేలియాకి తరలిపోవడంతో అవి తిరిగి భారత్‌కు తెప్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని పురావస్తు శాఖ ఏడీ గంగాధర్ తెలిపారు.

**'పగలే భయంకరంగా ఉంది...'**

'ఈ బౌద్ధ స్తూపం గురించి తెలుసుకుని ఇక్కడికి వచ్చాం. నిజం ఇది గొప్ప స్తూపం. నిర్మాణం అద్భుతంగా ఉంది. కానీ ఇక్కడ కనీస సౌకర్యాలు కూడా లేవు. కొండపైకి వెళ్లేందుకు సరైన దారి లేదు. చుట్టూ పిచ్చి మొక్కలు. పగలే భయంకరంగా ఉంది" అని మార్కాపురానికి చెందిన యాయేలు, గుంటూరుకి చెందిన దివ్య, అనిల్‌కుమార్ బీబీసీతో అన్నారు. "చాలాదూరం నుంచి స్కూలు పిల్లలు, కాలేజీల పిల్లలు వస్తుంటారు. ఇక విదేశీయులు, బౌద్ధాన్ని అనుసరించే వాళ్లు ఎక్కువమందే వస్తారు. వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. పక్కన గుండ్లకమ్మ నది ఉంది. కానీ బాగా అభివృద్ధి చేయాలి. ముందుగా సరైన రోడ్డు, విద్యుత్ సౌకర్యం కల్పించాలి." అని గైడ్‌గా పని చేస్తున్న యోహాన్ అన్నారు. "బౌద్ధ భిక్షువులు వర్షాకాలం నాలుగు నెలలూ బయట పర్యటించకుండా చాతుర్మాస వ్రత దీక్ష చేసేందుకు ఈ క్షేత్రాన్ని వినియోగించుకునే వారు. ఉత్తర భారతదేశంలోని సాంచి తర్వాత దేశంలోనే రెండో స్తూపం ఇది. ఈ బౌద్ధస్తూపం అభివృద్ధి, మ్యూజియం నిర్మాణం కోసం మా ప్రధాన కార్యాలయానికి ప్రతిపాదనలు పంపించాం. ఇంజనీరింగ్ సెక్షన్ నుంచి అనుమతి రావాలి. మ్యూజియం నిర్మాణానికి స్థలం ఇచ్చేందుకు రెవిన్యూ శాఖ సిద్ధంగా ఉంది. వచ్చే నెలలో ఆ పనులు ముందుకు తీసుకు వెళ్తాం. గతంలో ఇక్కడ వరుస దొంగతనాలు జరగడంతో ఒంగోలులో మ్యూజియం నిర్మించాలనే ప్రతిపాదన వచ్చింది. అయితే చందవరం గ్రామస్తులు వ్యతిరేకించడంతో స్తూపం వద్దనే మ్యూజియం నిర్మిస్తాం." అని ప్రకాశం జిల్లా పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గంగాధర్ బీబీసీకి తెలిపారు.

'డీపీఆర్ రాగానే అభివృద్ధిపై దృష్టి..'

"నిజంగా అది అరుదైన స్తూపమే. దాన్ని అభివృద్ధి చేయాలనే పర్యాటకశాఖ భావిస్తోంది. ఆ మేరకు గతంలో అక్కడ నిర్మించి వదిలేసిన క్యాంటీన్‌ను ఇప్పుడు పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్(పీపీపీ) విధానంలో ఎవరైనా ముందుకు వచ్చి తీసుకుంటే ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. అలాగే అక్కడి క్షేత్ర అభివృద్ధిపై పురావస్తు శాఖ డీపీఆర్ తయారు చేస్తోంది. ఆ నివేదిక వచ్చిన తర్వాత ముందుగా విద్యుదీకరణ చేపట్టి.. పర్యాటకులకు, సందర్శకులకు కనీస సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తాం." అని జిల్లా పర్యాటక శాఖ అధికారి కొప్పుల బెన్‌హర్ బీబీసీతో అన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710